నేటి దినపత్రిక
సూర్య
శుక్రవారం
17 నవంబరు
2023
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల

# ఆ భూముల వెనుక కుట్రను ఛేదించేనా?!

**సూర్యప్రతినిధి, ఒంగోలు**



మాజీ మంత్రి పరిశీలించకుండానే ఆ భూములు రైతులవి కావు అంటారు.. మరొకరు దళితులం కాబట్టే అప్రదిష్టకు గురిచేశారని పేర్కొంటారు.. మరి ఆ భూములు వాస్తవానికి ఎవరివి అనే దాని కంటే భూములు వెనుక జరిగిన కుట్రను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తుంది. ఈ క్రమంలో మండవ వారిపాలెం భూములను కాజేసేందుకు చేసిన కుట్ర వ్యవహారం వెనుక ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఒంగోలు నియోజకవర్గంలోని మండవవారి పాలెంలో రైతులకు సంబంధించిన 50 కోట్ల రూపాయలు విలువ చేసే భూములపై జరిగిన వివాదంపై సర్వత్రా చర్చ నడుస్తుంది. ఇప్పటికే ఆ భూములకు హక్కుదారులైన రైతులు తమకు ఆ భూములు ఎలా సంక్రమించాయో నిరూపించుకు నేందుకు వారి వద్ద ఉన్న అన్ని పత్రాలు ఆధారాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. తమ భూములను వివాదంలోకి లాగి భూములు కాజేసేందుకు జరిగిన కుట్రపై సమగ్ర విచారణ చేయాలని కోరుతున్నారు. అయితే అకస్మాత్తుగా శ్రీనివాసరావు మిగతా 3లో

ఆ భూములను సరెండర్ చేస్తామన్న బాలినేని

దళిత మహిళననే నాపై ఆరోపణలు: మేయర్ సుజాత

స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ రద్దు చేసుకుంటున్నాం

అన్ని ఆధారాలను కలెక్టర్‌కు అందజేసిన మండవవారిపాలెం రైతులు

ఒకరేమో ప్రభుత్వానివంటారు.. మరొకరు మనస్థాపం చెందానంటారు

వాస్తవాలను జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో నిగ్గుతేల్చేనా..?



## నా భర్త పేరుతో ఉన్న పవర్ ఆఫ్ అటర్నీ రద్దు చేసుకుంటున్నాం

### దళితులందరూ పెత్తందారుల కింద ఉండాల్సిందే

### మీడియాతో మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు ఏ భూములను కబ్జా చేయలేదని, మండువారిపాలెం భూముల వివాదంతో పేద బ్రాహ్మణుడు సహాయం చేయాలని భావించాను, అదే నేను చేసిన తప్పు అని ఒంగోలు మేయర్ గంగాడ సుజాత అన్నారు. గురువారం ఒంగోలులోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండువారి పాలెం వివాద భూములకు సంబంధించిన పలు విషయాలు తెలియజేశారు. పేద బ్రాహ్మణుడైన మంచ శ్రీనివాసరావు తన పూర్వీకులు నుండి సంక్రమించిన సర్వే నంబరు 494లో 14 ఎకాల మెట్ట భూమిని కొంత మంది మండువారిపాలెం కమ్మ కులానికి చెందిన వారు కౌలు తీసుకొని, ఆక్రమించుకున్నారన్నారు. ఈ క్రమంలో తమ వద్దకు సహాయం చేయాలని, తమ భూములను కబ్జాదారుల నుండి విడిపించాలని విజ్ఞప్తి చేశారు. మానవతాకోణంతో ఆలోచించి పేద బ్రాహ్మణుడికి సహాయం చేయాలని భావించి నా భర్త స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ రిజిష్టరు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ భూముల విషయంలో ఇదే జరిగిందని, ప్రతి పక్షాలు మాత్రం నేను భూములను కబ్జా చేసినట్లు ఆరోపణలు చేయడం దుర్మార్గం అన్నారు. దళిత మహిళ అనే కారణంతోనే నాపై ఇంత దారుణమైన అరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు సంబంధం లేని భూముల విషయంలో చేసిన స్పెషల్ పవర్ ఆఫ్ ఆటార్నీను రద్దు చేసుకుంటున్నట్టు మీడియా ముందు ప్రకటించారు.







## రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి పోరాడుదాం

వివరాలు లోపలి పేజీల్లో...






# ఓట్ల దొంగలొచ్చారు.. తస్మాత్ జాగ్రత్త

గతంలో ఇళ్లల్లో దొంగలు.. ఇప్పుడు ఓట్ల కోసం

రైతులకు నీరందించలేని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం

అడ్డదారుల్లో ముఖ్యమంత్రి అక్రమ సంపాదన

మద్యంతో వ్యాపారం చేస్తున్న ఏకైక సీఎం జగన్

మాఫియాకు అడ్డాగా ఇసుక

'మన పల్లెకు మన ఏలూరి'లో ఎమ్మెల్యే ఏలూరి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రైతాంగానికి నీరందించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. గురువారం దగ్గుబాడులో 'మన పల్లెకు మన ఏలూరి'లో భాగంగా జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తన ప్యాలెస్ నింపుకోవడం కోసం మద్యాన్ని వ్యాపారంగా మార్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. దేశంలో మద్యం వ్యాపారం చేసే ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలుస్తున్నాడని ఎద్దేవా చేశారు. సహజ వనరులను కొల్లగొడుతూ ఇసుక ధరలు పెంచి అక్రమ వ్యాపారానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అసమర్థత చేతగానితనం వల్ల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతన్నలకు సమస్యలు మిగతా 3లో

# పిడిఎస్ వాహనాలపై ప్రధానమంత్రి ఫోటో పెట్టండి: మిట్ట వంశీకృష్ణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం పటేల్ నగర్ బాపట్ల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశం నందు యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాని నరేంద్రమోదీ ఫోటో ఏర్పాటు చేయాలి ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తున్న 9260 రేషన్ వాహనాలకు అందించిన రాయితీలో 60 శాతం కేంద్రం మంజూరు చేసింది.కేంద్ర ప్రభుత్వ సాయంతో రేషన్ ద్వారా ఆహార ధాన్యాలను అందిస్తున్న రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాని నరేంద్రమోదీ ఫోటో లేకపోవడాన్ని భారతీయ జనతా పార్టీ యువ మోర్చా తీవ్రంగా ఖండిస్తోంది. భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ కృష్ణ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై, అక్రమాలపై ఎటువంటి పోరాటానికి అయినా మేమంతా సిద్ధం గా ఉన్నాము. ప్రతి ఏటా సుమారు రూ.6 వేల కోట్లతో 17 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 60 శాతం కంటే ఎక్కువ మంది పేదలకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రేషన్ ద్వారా అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఆహార ఈ ఏడాది డిసెంబర్ 2 వ తేదీ లోపు రాష్ట్ర వ్యాప్తం గా ఉన్న 9260 రేషన్ పంపిణీ వాహ నాలపై ప్రధాని నరేంద్రమోదీ ఫోటో ఏర్పాటుచేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, రెవె న్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికా రులను మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ అంశంపై రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత అధికారులకు లిఖిత పూర్వకంగా మెమోరాండం అందచేస్తాము. రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు మా డిమాండ్ ను స్వీకరించి దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఫోటో రేషన్ పంపిణీ వాహనాలపై ఏర్పాటు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. ఒక వేళ రాష్ట్ర ప్రభుత్వం మరియు అధికారులు స్పందించకుంటే భారతీ యజనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురం ధేశ్వరి, యువ మోర్చా అధ్యక్షులు మిట్టా వంశీ కృష్ణ నాయక త్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వాహనా లపై ప్రధాని నరేంద్రమోదీ ఫోటో డిసెంబర్ 3వ తేదీ నుంచి మేమే ఏర్పా టు చేస్తామని మీడి యా ప్రతినిధుల సమక్షంలో అధికారులకు తెలియ చేస్తున్నాము అని అన్నారు.

## సూపర్నిడెంట్ ని అభినందిచిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు జి దేవి



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని బాలిక సదన్ ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు జి దేవి గురువారం ఉదయం పరిశీలించారు. సదన్ లో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై విద్యార్థులను ఆమె స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల గదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన. రుచికరమైన. పౌష్టికాహారాన్ని అందిస్తున్న బాలికా సదన్ సూపర్నిడెంట్ సుబ్బ ల క్ష్మిని అభినందించారు. ఈకార్యక్రమంలో మహి ళా శిశు సంక్షేమ శాఖ పిడి .కె. ఉమా. సూపర్నిడెంట్ ఎం. శేఖర్. ఐసిడిఎస్ సిడిపిఓ బి శైలజ. సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో విద్యార్థిని విద్యార్థులకు వకృత్వ పోటీలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు 56వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాల అభివృద్ధికి సేవలందించిన మహనీయుడు గ్రంథాలయ ఉద్యమ పితామహుడైన అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి ఆర్ . శ్రీనివాసాచార్యులు పూలమాలలు వేయగా గ్రంథాలయ అధికారి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించిరి. తదుపరి సబ్ జూనియర్స్ కు అయ్యంకి వెంకటంˆమణయ్య,జూనియర్స్ కు పాతూరి నాగభూషణం మరియు సీనియర్స్ కు ఎస్. ఆర్. రంగనాథన్ అనే అంశాలపై వకృత్వ పోటీలు నిర్వహించడమైనది. ఈ పోటీలకు బాలుర ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యా యులు రాంబాబు,బాలికల ఉన్నత పాఠశాల ల్యాబ్ అసిస్టెంట్ ఆర్ . శ్రీనివాసాచార్యులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బి.ఎఫ్.ఎస్ ఉపాధ్యాయులు సిహెచ్ .సుధాకర్ న్యాయ నిర్ణేతలు గా ఉన్నారు. ఈ కార్యక్ర మానికి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుప్రోలు వెంకటేశ్వర్లు కి నివాళులర్పించిన వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల రూరల్,మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, భర్తీపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మనుబ్రోలు.వెంకటేశ్వర్లు మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

నగరం, మేజర్‌న్యూస్: స్ధానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సాధారణ సమావేశం నేడు అనగా శుక్రవారం ఉదయం గం.11లకు కార్యాలయంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎంకె చక్రపాణిప్రసాద్ గురువారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అందరు ఎంపీటీసీ, కోఆప్షన్, జడ్‌పీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, అధికారులు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

# మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతృప్తికరంగా ఉందని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ అధ్యక్షులు కందుల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక సంత బజార్ లో గల శ్రీ రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థాన ప్రాంగణంలో అధ్యక్షులు వెంకటేశ్వరరావు దంపతులు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం మాల ధరించిన స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ఈ కమిటీ ఆధ్వర్యంలో స్వాములకు సద్ది ఏర్పాటు చేయటం జరుగుతుంది. కమిటీ సభ్యులు, భక్తుల సహాయ సహకారాలతో ఈ సంవత్సరం కూడా స్వాములకు అన్నదానం చేయటం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈరోజు నుండి 41 రోజులు పాటు నిరంతరం స్వాములకు సద్ది కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు కుంచా శ్రీనివాసరావు, నాగుల పున్నారావు, ఉయ్యూరు రవీంద్ర బాబు, కట్టా శ్రీనివాసరావు, రావూరి శివ నాగేశ్వరరావు, వంగర చక్రవర్తి, మాచర్ల బ్రహ్మం, బెల్లంకొండ ముక్తేశ్వరరావు, లచ్చి ఏడుకొండలు, తుళ్లూరు శరత్ బాబు, మొగిలిపు లక్ష్మణ్, పులిగడ్డ నాగ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ని సత్కరించిన జనసైనికులు



బాపట్ల, మేజర్‌న్యూస్: తెనాలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ పిఎసి చైర్మన్, తెనాలి నియోజకవర్గానికి జనసేన పార్టీ తరుపున పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ గ నియమితులైన నాదెండ్ల మనోహర్‌ని మర్యాదపూర్వ కంగా కలిసి అభినందనలు తెలియజేసిన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసీ కుమారి, కర్లపాలెం మండల ఉపాధ్యక్షులు చిలకల సురేంద్రబాబు, కారుమూరి అంజనేష్ నాయుడు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా మజూరీలు పెంచాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: నిత్యం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా, చేనేత కార్మికుల మజూరీలు పెంచాలని చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు, మాస్టర్ వీవర్లకు,సహకార సంఘాల ప్రతినిదులకు విజ్ఞప్తి చేశారు.గురువారం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఐక్య కార్యాచరణ సమితి నాయకులు మురుగుడు సత్యనారాయణ,మర్రివాడ వెంకటరావు, గొట్టుముక్కల బాలాజీలు మాట్లాడుతూ పాత రేపల్లె తాలూకాలో చేనేత కార్మికుల మజూరీలు పెంచి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న దన్నారు.గత రెండేళ్లుగా నిత్యవసర వస్తువుల ధరలు 100 నుంచి 150 శాతం పెరిగాయని కార్మికుల మజూరీలు పెరగకపోవడంతో నేత వృత్తిపైనే ఆధారపడి బ్రతుకు సాగిస్తున్న కార్మికులు, చాలిచాలని కూలీతో కుటుంబ పోషణ భారంగా మారి ఆర్థిక పరంగా కష్టాలను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు మజూరీలు పెంపుదల చేయాలని సత్యనారాయణ, వెంకటరావు, బాలాజీలు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు దీపాల సత్యనారా యణ, కొడాలి రామకోటేశ్వరరావు, దొంతు శ్రీనివాస రావు,బట్టు నాగమల్లేశ్వరరావు,కె. మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కుల జన గణన-2023 జిల్లా స్థాయి సదస్సు

- మేధ శ్రీనివాసరావు



బాపట్ల,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం స్పందన మందిరం నందు నిర్వహించిన రాష్ట్ర కుల గణన 2023 జిల్లాస్థాయి సదస్సులో సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు గొర్ల శ్రీనివాసరావు పాల్గొని కొన్ని సూచనలు చేశారు. ఈ సంద ˆర్భంగా వారు తెలియజేసిన వివరాలు స్వతంత్ర భారతదేశంలో బీహార్ తర్వాత కులజన గణన ప్రక్రియ ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ బిహార్ లో లాగా ఆర్థిక స్థితిగతిని లెక్కించాలి సర్వే నమూన పత్రంలో ఇంటి వివరాలు సంబంధించి ఇల్లు సొంతదా అద్దెదా -కాలం పొందుపర చాలి. సర్వే పూర్తి అయిన పిదప వివరాలు ఆమోదించడానికి ముందు ప్రజలందరికీ పబ్లిక్ ఆడిట్ నిమిత్తం బహిర్గతం చేయాలి. అంతిమంగా ప్రజల యొక్క సూచనల మేరకు చేర్పులు మార్పులు జరిగిన తర్వాత ఆ సమాచారాన్ని ప్రభుత్వం ఆమోదించాలి అని ప్రతిపాదించినట్లు తెలిపారు.

# బాబు సాకులు మానుకో-జగనన్నే మా నమ్మకం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో నవరత్నాల కార్యక్రమాలతో పేద బడుగు బలహీన వర్గాల అవసరాలకు అనుగుణంగా పాలన చేస్తున్న జగనన్నే మన రాష్ట్రానికి కావాలని ఎంపీపీ, జడ్పిటిసి లు దావూరి లలిత మల్లేశ్వర రావు, తిరువేదుల ఉదయ భాస్కరి బాలాజీ లు అన్నారు. భట్టిప్రోలు మండలం ఐలవరం సచివాలయం-2 పరిధిలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆంధ్ర ప్రదేశ్ కు ఎందుకు కావాలి! మరియు బాబు సాకులు మానుకో జగనన్న మా నమ్మకం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ సెక్రటరీ జి శ్రీనివాసరావు అధ్యక్షత ˆనవహించారు.ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఎందుకు కావాలంటే అమ్మ ఒడి ఇళ్ల పట్టాలు ఎస్సీ,ఎస్టీ, బీసీలకు 18వేల 750 ఆసరా ఇళ్ల పట్టాలు, సుమారుగా 33 లక్షల రైతు భరోసా, కాపు నేస్తం,ఈబిసీ నేస్తంతో పాటు అనేక సంక్షేమ పథకాలు ఇస్తానని చెప్పి, దమ్ముగా ఇచ్చారని, అందుకే జగనన్న ఆంధ్రప్రదేశ్ కావాలని చెప్పారు. జడ్పిటిసి మాట్లాడుతూ నేతన్న నేస్తం, గోరుముద్ద,ఫీజు రియం బర్స్మెం ట్ నాడు-నేడు కార్యక్రమాలను చేశారన్నారు.కనుకనే జగనన్నే కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎం శ్రీను,వైస్ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి,గ్రామ ప్రెసిడెంట్ మాచర్ల కోటేశ్వరరావు, కోఆప్షన్స్ సభ్యుడుషేక్ సలీం,ఈ ఓ పి ఆర్ డి టీ ఉషారాణి,వైస్ ప్రెసిడెంట్ కర్ర జయశ్రీ, వాలంటీర్లు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఓట్ల దొంగలొచ్చారు.. తస్మాత్ జాగ్రత్త



**మొదటి పేజీ తరువాయి** తెచ్చిపెట్టే ముఖ్యమంత్రి ఈ ప్రభుత్వం మనకు అవసరమా అని ప్రశ్నించారు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ ప్రాంతంలో రైతులకు ప్రణాళికాబద్ధంగా సాగునీరు అందించిన దాఖలాలు లేవన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగర కాలువలు ఆధునికరించి ఒక ప్రణాళిక బద్ధంగా పంటల అవసరాలకు అనుగుణంగా సాగునీరు అందించామని గుర్తు చేశారు. వ్యవసాయం మీద ఆధారపడి రైతులు కౌలు రైతులు ఎక్కువగా ఉన్న గ్రామం దగ్గుబాడు అన్నారు. దగ్గుబాడు అభివృద్ధి బాధ్యత తనదేనని వచ్చే మన ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కులం మతం ప్రాంతం పేర్లు చెప్పి మరొక్క ఛాన్స్ అడుగుతారని మనం అప్రమత్తంగా ఉండాలని, విజ్ఞతతో, అభివృద్ధి చేసిన వారికే ఓటేయాలని కోరారు. ఎక్కడైతే 2019లో అభివృద్ధి ఆగిపోయిందో అక్కడి నుండే తిరిగి మన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ కొనసాగిస్తాం అని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గతంలో ఎప్పుడైనా ఇళ్లలో దొంగలు పడేవారు. ఇప్పుడు గ్రామాల్లో దొంగలు (ఓట్లు దొంగలు) పడుతున్నారన్నారు. అక్రమంగా బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా పెట్టి ఓట్లు తీసేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంకా చాలా చోట్ల ఇలాగే ఫారం 7లు పెట్టారు. ఇందులో ఉన్న వారందరి మెడకు ఉచ్చు చ్చు బిగుస్తుందని తీగ లాగాం డొంకంతా కదులుతుందన్నారు. ఇప్పటికే ముగ్గురు ఎస్ఐలు ఒక సీఐ సస్పెండ్ అయ్యారు. 12 మంది బిఎల్వోలకు షోకాజు నోటీసులు ఇచ్చారు. పోలీస్ స్టేషన్లో ఇప్పటికే 14 ఎఫ్ఐఆర్లు నమోదయ్యాయి. 159 మంది ఇందులో ఉన్నారు. 30 మంది పై చర్యలు తీసుకున్నారు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని 1300 మంది ఈ దొంగతనానికి తమ సహాయ సహకారాలు ఇది సైబర్ క్రైమ్ కింద అతిపెద్ద నేరం అన్నారు. అంతేకాకుండా ఫేక్ సిమ్ కార్డ్ రాకెట్ కూడా వీళ్లకు వర్తిస్తుందని ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు ఒక ఓటు కూడా పోనివ్వకుండామన శక్తి వంచన లేకుండా పోరాడుతాం అన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తూ ముందుకు సాగారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య చేశారు. తొలుత ఓరుగంటి కనక నాగవరప్పమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే ఏలూరికి అడుగున బ్రహ్మరథం పట్టారు.

# కొప్పోలు స్థల వివాదంలో అందరం బంధువులమే...!!

## ప్రస్తుతం కోర్టులో నడుస్తోంది, భూ వివాదంలో రాజకీయ జోక్యం లేదు – మీడియాతో బుడే సాహెబ్ కుమారులు వెల్లడి



ఒంగోలు, మేజర్న్యూస్ :కొప్పోలు గ్రామ సర్వే నంబరు 613/లో 3.18 సెంట్లు భూ వివాదం ప్రస్తుతం కోర్టులో నడుస్తుందని, ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని బుడే సాహెబ్ కుమారులు పేర్కొన్నారు. గురువారం ఎంసీఏ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పూర్తి వివరాలు తెలియజేశారు. సర్వే నం. 613/లో 3.18 సెంట్లు పొలంను కొప్పోలు నివాసి వద్ద దుబాయ్లో ఉంటున్న షేక్ కాలేషా వలి వద్ద బుడే సాహెబ్ కుమారులైన షేక్ కరిముల్లా, షేక్ గౌస్ భాషా, షేక్ ఖాదర్ భాషా, షేక్ రహంతుల్లా, షేక్ ఫైజుల్లాలు కొనుగోలు చేశాము. అందులో సగభాగమైన 1.59 సెంట్లుకు రూ 30,80,000 ఇచ్చాము. అయితే కొన్ని పరిస్థితుల రిత్యా రిజిస్ట్రేషన్ షేక్ కాలేషావలి పేరుపై చేశాము. 3.18 సెంట్లులో పడమర వైపు సగ భాగం ఏ.1.59 సెంట్లు మాకు రాగ అతను దుబాయ్ నుండి మేలో ఒంగోలు రావడంతో షేక్ కాలేషావలి వారి తమ్ముడు నజీర్ అహ్మద్ మాకు ఒప్పంద పత్రం వ్రాయించి ఇచ్చారు. మీరు కోరినట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని నమ్మబలికారని అన్నారు. మాకు తెలియకుండా మేము కొనుగోలు చేసిన పొలంను వేరే వాళ్ళకు అగ్రిమెంట్లు చేసినట్లు తెలిసిందన్నారు.

విషయం తెలిసి వారిని అడిగితే మీరు ఎప్పుడు డబ్బులు ఇచ్చారని దబాయించాడని అన్నారు. ఒప్పంద పత్రంలో కోర్టును ఆశ్రయించామని తెలిపారు. వారు కూడా మా బంధవులేనని, ప్రస్తుతం ఈ స్థల వివాదం కోర్టులో నడుస్తుందని తెలిపారు. ఈ స్థల వివాదంలో వైసిపీ నేత నితిన్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు, రాజకీయ పార్టీలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. స్థలం విషయంలో లీగల్ గానే ముందుకు వెళు తున్నట్లు పేర్కొన్నారు.

# విశ్వ కర్మ కౌసల్య యోజన ప్రధాని మానస పుత్రికపై అవగాహన



గిద్దలూరు, మేజర్న్యూస్: పట్టణంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రారంభించిన విశ్వకర్మ కౌసల్య యోజన పథకం అవగాహన సమావేశం గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు భవనాసి వెంకట రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధి కార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ ఈ పథకం 18 రకాల చేతి వృత్తులు చేసేవారు ఈ పథకం ద్వారా ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పథకం రెండవ ఫేజ్లో మన జిల్లా ఎంపిక చేయబడింది. కావున చేతి వృత్తులు వారు స్థానిక సిఎస్సి సెంటర్లలో నమోదు చేసుకోవాలని వారికి తరువాత 15 రోజుల ట్రైనింగ్ ఉంటుందని ఈ ట్రైనింగ్లో రోజుకు 500 ఇస్తారు. తరువాత వారి ఇన్స్ట్రుమెంట్స్ కొనుగోలుకు రూ.15వేలు ఇస్తారు. తరువాత వారికి బ్యాంక్ వారి ద్వారా మొదటగా లక్ష రూపాయల వరకు లోన్ ఇస్తారని 18 రకాల చేతి వృత్తులు వారు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. ఈ పథకానికి కేంద్రం 13 వేల కోట్లు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, జిల్లా ప్రచార కన్వీనర్ ఆర్.కాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు మునాగనురి రామకృష్ణ, రూరల్ బీజేపీ అధ్యక్షుడు కె.తిరుపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్, రూరల్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాండు, పట్టణ బీజేపీ ట్రెజరీ నూకల శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ కార్యదర్శి కుమార స్వామి, విశ్వ బ్రాహ్మణ సభ్యులు శరాబు దత్తచారి, కోడూరు చంద్రశేఖర్, మునులపాటి వీర భద్రాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఆ భూముల వెనుక కుట్రను ఛేదించేనా?!

**మొదటి పేజీ తరువాయి** అనే వ్యక్తి అక్కడి 14 ఎకరాల భూములను ఒంగోలు మేయర్ సుజాత భర్తపై స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ ఇవ్వడం ఈ వ్యవహారం దుమారాన్ని రేపింది. పదేపదే మేయర్ సుజాత సహాయం చేయాలనుకున్నాం అని చెబుతున్నా సహాయం చేయాలనుకుంటే స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ ఎందుకనే ప్రశ్న ఉత్పన్నమవడంతో దిద్దుబాటు చర్యలకు మేయర్ దిగారు. ఈ క్రమంలో ఆమె కొత్త కోణంలో ఈ వ్యవహారంలో తాను మనస్థాపానికి గురయ్యానని సహాయం చేయడం నేను చేసిన తప్పు దళితులు కిందనే ఉండాలి.. ఎవరికి సహాయం చేయకుడదు పెత్తందారులకు ఎదురు వెళ్లనంటూనే పవర్ ఆఫ్ పట్టాను రద్దు చేసుకుంటున్నట్లు తెలిపారు. మండవవారిపాలెం రైతులకు చెందిన భూములను ఎందుకు వివాదంలోకి లాగారనేది ఇప్పుడు చర్చగా మారింది. భూములపై కన్నేసి వాటిని కాజేసేందుకు అవకాశం కుదరకపోవడంతోనే నేడు సర్దుకున్నారనే భావన ప్రజల్లో వ్యక్తమౌతుంది. రైతులు ప్రతిఘటించకపోయినా, అప్రమత్తంగా వ్యవహరించకపోయినా మరో పెద్ద భూ కుంభకోణం జరిగి ఉండేదని స్థానికులకు అంటున్నారు. ఇదే క్రమంలో ఆ భూములు తమ పూర్వీకుల నుంచి తమ ఆధీనంలో ఉన్నాయని రైతులు చెబుతున్నా వాటిని పూర్తి వివరాలను తెలుసుకు కోకుండా మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆ భూములు ప్రభుత్వానికి అప్పగించేలా చేస్తామని ప్రభుత్వానికి చెందినవని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. తాము ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములని వాటికి సంబంధించిన ఆధారాలు కలెక్టర్కు అందజేశామని రైతులు అంటున్నా బాలినేని వ్యాఖ్యలు కొత్తకోణంకు దారితీస్తుంది. భూములపై వాస్తవాలను అధికారులు నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉంది.

# విద్యార్థులకు పాటల పోటీలు



మార్కాపురం, మేజర్న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయం మార్కాపురం నందు గురువారం రోజున గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు గ్రంధాలయ పితామహులు అయ్యంకి వెంకట రమణయ్య, డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం మొదలగు వారిని స్మరించుకోవడం జరిగినది. తరువాత పాటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంకు 42 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది. న్యాయ నిర్ణేతలుగా రాయప్రోలు వెంకటేశ్వర్లు, డాక్టర్ ఓరుగంటి మమత, ఓరుగంటి సునంద, జవ్వాజి సంధ్య, ఎస్.డి.అమీనా, కె.విజయలక్ష్మి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి ఎన్.కీర్తన, రెండవ బహుమతి కె.జోహన్న, మూడో బహుమతి వి.మహిమ, సీనియర్ విభాగము నందు ప్రథమ బహుమతి ఎం.శ్రీదేవి, రెండవ బహుమతి పి.అజ్మీర్ ఖాన్, మూడవ బహుమతి జె.సుజిని గెలుపొందడం జరిగిందని గ్రంథ పాలకులు జీవి శివారెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు పలు పోటీలు



టంగుటూరు, మేజర్న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గురువారం గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు ఆధ్వర్యంలో గ్రంథాలయ పితామహులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం చిత్రపటాల కు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హైస్కూల్ అకడమిక్ డైరెక్టర్ వి.రాజా సింహ, ఏఎస్ఐ ఎన్.శ్రీధర్ రావు, హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ అరుణ, శ్రీ చైతన్య హైస్కూల్, శాతవాహన హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**NAME CHANGE**

I jarugumalli Preethi Serena D/o jarugumalli Prakash Raj hence shall be Jarugumalli Serena Raj D/0 jarugumalli PrakashRaj D-no : 2-49, nayanapalli, vetapalem 523187, bapatla(dist).

# షాది ఖానా నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారు?



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్:ముస్లిం సమాజం నందు శుభకార్యాలు మరియు ఇతరత్రా అవసరాల కొరకు వేలకు వేలు ఖర్చు భరించలేరనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం 1999వ సం లో జీఓ నంబర్ 103/1999 ద్వారా మండల స్థాయిలో సైతం షాది ఖానాలు నిర్మాణం చేపట్టేలా ఆదేశాలు జారీ చేసిందని మండల మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందులో భాగంగా తొ లుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంపీ పనబాక లక్ష్మి రూ 5 లక్షలు కేటాయించగా పనులు ప్రారంభమయ్యాయని, 2018 మార్చి నెలలో అప్పటి టిడిపి ప్రభుత్వం రూ 20 లక్షలు,ఇంకా మిగిలి ఉన్న పని పూర్తిచేయ డానికి 2019 జనవరి నెలలో మరో రూ 25 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ తర్వాత జరిగిన ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి ఇప్పటివరకు భట్టిప్రోలు లో నున్న షాది ఖానాకు నిధులు కేటాయించకుండా తాత్సారం చేస్తూన్నారన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరసంవత్సరాలు పూర్తయిన ఇప్పటి వరకు షాది ఖానా నిర్మాణం పనులు పూర్తి చేయకపోవడంతో,ఆ ప్రాం తమంతా అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతోందని, మైనారిటీ హక్కుల

### మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి

పరిరక్షణ సమితి భట్టిప్రోలు కమిటీ అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు షాదిఖానాను సందర్శించి అక్కడ పరిస్థితు లను సమీక్షించి ప్రభుత్వ పెద్దలు త్వరిత గతిన ఈ అంశంలోజోక్యం చేసు కొని నిర్మాణ పనులు పూర్తి చేయా లని,మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి భట్టిప్రోలు కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ ఇస్మాయిల్, సెక్రటరీ యండి సలీం, ఇర్ఫాన్, యండి సొహెల్,అక్బర్, కరిము ల్లా,మూస, బదురుల్లా,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల అభివృద్ధికి కృషి చేసిన పసాద్‌కు అభినందనీయులు



నగరం, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల రేపల్లె తాలూకా విద్యాభివృద్ధి సొసైటీ వైస్ ప్రసిడెంట్ డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్ ద్వితీయ వర్ధంతిని పురస్క రించుకుని కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల పాల కవర్గ సభ్యులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, కొసరాజు రమణమూర్తిలు మాట్లాడుతూ కాలానుగుణంగా విద్యలో వచ్చే మార్పులకు ధీటుగా కళాశాలను తీర్చిదిద్దేందుకు ఎస్ఆర్‌కె ప్రసాద్ అవిరళ కృషి చేయటం అభినందనీయమంటూ ఘనం గా నివాళులర్పించారు. కళాశాల సెక్రటరీ కరస్పాం డెంట్ బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్ ఆశీస్సులతో కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ గ్రామీణ వాతావరణంలో నెలకొల్పిన ఈ కళాశాల ఉన్నతికి నిర్విరామంగా డాక్టర్ ఎస్ ఆర్‌కె ప్రసాద్ చేసిన కృషిని ప్రశంసించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర రావు, కార్యాలయ మేనేజర్ అమరేష్‌రెడ్డి, భౌతిక శాస్త్ర విభాగా ధిపతి డాక్టర్ పి. శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎంవి శివయ్య, ఎన్‌సిసి ఆఫీసర్ వి. సాంబమూర్తి, రెడ్‌క్రాస్, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ యు. గోపీకృష్ణ, అధ్యాపకులు వైపి కామేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



రేపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాలన రాష్ట్రానికి అవసరమని గుర్తించిన అనేక కుటుంబాలు, యువత పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గం లోని నగరం మండలం పవిడిమర్రు, తోటపల్లి గ్రామాలకు చెందిన పలువురు వైసిపి సానుభూతిపరులు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పమిడిమర్రు, తోటపల్లి గ్రామాలకు చెందిన భత్తుల పవన్ కుమార్, ఉప్పాల చెన్నకేశవులు, వైసిపిని వీడి టిడిపి సభ్యత్వం పొందారన్నారని తెలిపారు అదే గ్రామానికి చెందిన గోవాతోటి సునీల్, భూషణ్ రావు, గుమ్మడి సురేష్, సుందర్ రావు, ప్రమోద్ టిడిపిలో చేరినట్టు చెప్పారు. వీరితోపాటు ఆయా గ్రామాలకు చెందిన మరో 60 కుటుంబాలు పార్టీలో చేరటం శుభ సూచకం అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను భరించలేక టిడిపిలో చేరుతున్నట్లు సభ్యులు చెప్పారని వివరించారు. నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో అణచివేతలు, అన్యాయాలు ,అక్రమ కేసులు తప్ప అభివృద్ధి చేసింది లేదన్నారు. వైసిపి పాలన పట్ల విరక్తి చెందిన సదరు వ్యక్తులు టిడిపి తీర్థం పుచ్చుకున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గం నుండి భారీస్థాయిలో పార్టీలో చేర్పులు ఉంటాయన్నారు. అందరూ ఐక్యంగా ఉండి అరాచక పాలనను అంతమొందించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంతాని మురళిధరరావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు గ్యారంటీ ఉంటుందని పట్టణ టిడిపి అధ్యక్షుడు నాగుల పున్నారావు అన్నారు. గురువారం స్థానిక236, 237వ వార్డులో భవిష్యత్ గ్యారంటీ– బాబు షూరిటీ కార్యక్రమం బూత్ కన్వీనర్ కందుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి తిరిగి చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే పథకాలను వివరిస్తూ షూరిటీ కరపత్రాలను పంచుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అవకాశం అని వైసిపికి అధికారం కట్టబెట్టిన పాపానికి రాష్ట్రాన్ని అంధకారంగా మార్చారని విమర్శించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మద్యం నిషేధం పేరుతో మహిళలను దగా చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు అధికారం రావాలి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ కే మూర్తి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మ్యానిఫ్టోలు మహాలక్ష్మి లాంటి మహాశక్తి పథకం మహిళలకు వరం లాంటిది, టిడిపి పాలనలో యువతి ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా బాధ్యతగా తీసుకొని చంద్రబా బును ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామ కృష్ణ, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి వి శ్రీనివా సరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వ రావు, ఐటీడీపీ అధ్యక్షులు దుర్గారెడ్డి, లచ్చి రామా రావు, కాటూరి శ్రీహరి, దేవరకొండ వెంకట్రావు, నాయుడు అంబే ద్కర్, రాజేష్, నాగుల రామకృష్ణ, మండూరు చిరంజీవి పాల్గొన్నారు.

## గ్రామ వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ ను సన్మానించిన ఆశ్రమ కమిటీ



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం పేటేరు పంచాయతీలో నెలకొని ఉన్న శ్రీశ్రీశ్రీ భగవాన్ వెంకటరాజా యోగేంద్ర స్వామి వార్ల 13వ వార్షికోత్సవ ఆరాధన మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ కనపర్తి రవికిరణ్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరం కులమతాలకు అతీతంగా ఒకరు ఒకరు గౌరవించుకుంటూ ముందుకు సాగుదాం అని ఆ విధంగానే పంచాయతీలో ప్రతి పండుగను కులమతాలకు అతీతంగా ఘనంగా జరుపుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నామని ఆయన తెలిపారు ప్రతి దేవాలయమును రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు అనంతరం ఆశ్రమ కమిటీ సభ్యులు రవికిరణ్ ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ గట్టు రాఘవయ్య , బోర్డ్ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాల ద్వారా అందరికీ లబ్ధి



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అందరికీ లబ్ధి చేకూరుతుందని రేపల్లె మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు అన్నారు గురువారం రాష్ట్రానికి జగనన్న అవసరం కార్యక్రమంలో భాగంగా గుడికి లంక పంచాయతీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు ద్వారా కులమత పార్టీలకతీతంగా పథకాల అందించి అందరిలో ఐక్యత భావం తీసుకువచ్చారని ఆయన తెలిపారు గతంలో జన్మభూమి కమిటీల పేరుతో వచ్చిన పథకాలని అవినీతిమయం చేస్తూ వారి అనుకూలస్తులకు మాత్రమే అందించే వారిని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి తనకు ఓటు వేసిన వేయకపోయినా తన పార్టీ అయినా కాకపోయినా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకం అందాల నిద్ర సంకల్పంతో పథకాలు అందిస్తున్నామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెనుమల సుశీల మేడికొండ సుధాకర్ చంద్రహాసన్ గ్రామ సర్పంచ్ యరగల శ్రీనివాసరావు, నియోజకవర్గంలో సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు మండలి అంజయ్య,జె.ఏ.సి.కన్వీనర్ కాగితాల కృష్ణ కిషోర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రావు నెహ్రూ లక్ష్మీ ప్రభాకర్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ పరిద్, సీనియర్ నాయకులు గరికపాటి బానుకోటి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు బాపట్ల తనిఖీలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ఫుడ్ కమిషనర్ సభ్యురాలు జి దేవి పలు స్కూళ్లను అంగన్వాడీ సెంటర్లను సివిల్ సప్లై గోడౌన్లను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో బాలింతలకు గర్భవతులకు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వయసుగల పిల్లలకు పోషక ఆహారం అందించాలని ఆమె అన్నారు.ఈ విషయంలో ఎక్కడైనా అవకతవకలు జరిగిన ప్రభుత్వం సహించేది లేదని ఆమె అన్నారు. స్కూళ్లలో జగనన్న గోరుముద్ద సక్రమంగా అమలయ్యేలా డీఈఓ ఎంఈఓ హెడ్మాస్టర్లు స్కూల్ మాస్టర్లు పర్యవేక్షించాలని, ఈ విషయంలో ఎవరు అలసత్వం వహించిన వేటు తప్పదని ఆమె హెచ్చరించారు.సివిల్ సప్లై అధికారులతో మాట్లాడుతూ అన్ని రేషన్ షాపులకు సక్రమంగా రేషన్ పంపిణీ చేసి ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డి.ఎస్.ఓను ఆదేశించారు.

## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: భూమి మీద నివసించే ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉంది ప్రేమానురాగాలతో మెలగాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోన్ 4 ఇంచార్జ్, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సూచించారు. గురువారం మండల పరిధిలో నినల్లూరు సౌత్ హరిజనవాడలో శ్రీ అయోధ్య రామాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న అనగాని మాట్లాడుతూ సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల వారికి అందర్నీ సమా నంగా చూసేది దైవ స్వరూపమేనని అందుకే ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండా లని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామీజీలు గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే విశిష్టమైనది




కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీ రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వేదిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఊరురా జన విజ్ఞానం కార్యక్రమంలో భాగంగా గురువారం కర్లపాలెం మండలంలోని యాజలి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పక్షోత్సవాలనుని వెంకటేశ్వర రెడ్డి ప్రారంభించారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలో విశిష్టమైనద న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాం గ డ్రాఫ్ట్ చైర్మన్ గా ఉండి రచనలు చేశా రు. రాజ్యాంగ నిర్మాణ పరిషత్ ద్వారా భారత ప్రభుత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాస రావు ఫజుల్లా ఖాన్, రామ్మోహన్ రావు ఎస్ కే సుభాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రంగ రథసారధి జగన్మోహనరెడ్డి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సృష్టించి సంక్షేమరంగ రథసారధిగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదర్శంగా నిలిచినట్లు సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య అన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం మండలంలోని పెదరాజు పాలెం సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సర్పంచ్, అధికారులు సచివాలయం పరిధిలో వైసీపి ప్రభుత్వం గతనాలుగున్నర సంవత్సరాల పాలనలో వివిధ సంక్షేమ పథకాలద్వారా లబ్ధిపొందిన లబ్దిదారుల వివరాలు వచ్చిన ఆర్థిక సంక్షేమం ప్రదర్శన బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసం క్షేమం లక్ష్యంగా రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతికుటుంబానికి కులమతవర్గ పార్టీలక తీతంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రప్రజల అభిమానాన్ని పొందిన సిఎం జగన్ మరొకసారి

## సర్పంచ్ పందిళ్ళ నాగమణి ఎల్లయ్య

రాష్ట్రానికి ముఖ్య మంత్రి కావాలని సంక్షేమం అభివృద్ధి జరగాలంటే రాబోవు ఎన్నికల్లో వైసీపిని ఆదరించి అండగా నిలబడి ముఖ్య మంత్రిగా జగన్మోహనరెడ్డికి మరొక సారి అవకాశం కల్పించాలని అన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వలన సచివాలయం పరిధిలో అందిన ఆర్థికసాయం గురించి అధికారులు వివరించారు. ఈకార్యక్రమం లో యంపిడిఓ రామచంద్ర రావు, ఇఓపి ఆర్డి సుందర రామయ్య, సర్పంచ్ పంది ళ్ళ నాగమణి ఎల్లయ్య, నాయకులు భువ నగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, దనెం కుల నాగేంద్ర, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ



రేపల్లె మేజర్‌న్యూస్: విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండి వారి బంగారు భవితకు మార్గం సులభతరం చేసుకోవాలని మౌంట్ ఫోర్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రదర్ కిరణ్ కుమార్ సూచించారు గురువారం స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల బాలల దినోత్సవం పురస్కరిం చుకుని స్థానిక ఎం. సి.ఏ. హాల్ నందు నిర్వహించిన బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలలో పాఠశాల విద్యార్థులు అనేక బహుమతులు సాధించారని తెలిపారు. గ్రూప్ డాన్స్ విభాగంలో ప్రథమ బహుమతి, సోలో డాన్స్ విభాగంలో జానపద నృత్యంలో పవిత్ర, క్లాసికల్ విభాగంలో అనన్య, దేశభక్తి గేయ విభాగంలో హాసిని సీనియర్స్ క్యాటగిరిలో ప్రథమ బహుమతి సాధించారన్నారు. అదేవిధంగా జూనియర్స్ సోలో డాన్స్ నందు జానపద నృత్యంలో సింధూషా, దేశభక్తి గేయ విభాగంలో సుమశ్రీ సబ్ జూనియర్స్ విభాగంలో గ్రీష్మ మొదటి బహుమతులు సాధించారని అంతేకాక ఇటీవల జరిగిన అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలలో కే. లక్ష్మీ తులసి అండర్-17 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక కావడం విశేషం అన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్. అభినందించారు.

## దేశానికే జగనన్న పథకాలు ఆదర్శం




రేపల్లె మేజర్‌న్యూస్: భారతదేశానికే ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా అన్నారు. గురువారం 8 10 వార్డుల సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన రాష్ట్రానికి జగనన్న అవసరం కార్యక్రమంలో భాగంగా పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాధా కృష్ణమూర్తి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్రంలో కులమత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రతి పేదవాడు ఆర్థికంగా స్థిరపడి తమ కుటుంబాలను మంచి మార్గంలో నడుపుతున్నారని ఆయన తెలిపారు. పట్టణ కన్వీనర్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో కూడా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవని జగనన్న అంత మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి చరిత్రలో నిలిచిపోయారు అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ మాట్లాడుతూ పట్టణంలో గతంలో విస్మరించిన అనేక పనులను నేడు పూర్తి చేసామని కోట్ల రూపాయలు ఖర్చు చేసి పట్టణాన్ని ఆధునికరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వీరబాబు, పాండురంగారావు, బేతపూడి కోటేశ్వరరావు, సింహాచలం, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురికి కుక్క కాటు

కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కోనేటి వీధికి చెందిన షేక్ షబ్బర్, యూసుఫ్ అనే ఇద్దరు భవననిర్మాణ కార్మికులు పనికి వెళ్తుండగా కుక్క కాటుకు గురైన సంఘటన గురువారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పట్టణంలో ఇటీవల కాలంలో ఎంతోమంది కుక్కకాటుకు గురవుతున్నారు. కంభం కందులాపురం పరిధిలోని పలు వీధులలో కుక్కలు స్వైర విహారం చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కుల జనగణన ఏర్పాటు కై సదస్సులు నిర్వహించడం హర్షనీయం



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ బాపట్ల పట్టణం చీలు రోడ్డు నందు విశ్వశాంతి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ కులగణనతో వెనుకబడిన కులాలకు చెందిన వారు విద్య, ఉద్యోగ, సామాజిక సామాన్యత్య సాధించేలా ప్రభుత్వ కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. కులగణనను ప్రారంభించే క్రమంలో కలెక్టర్ కార్యాలయంలో అన్ని కులాలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను స్వీకరించడం అభినందనీయమన్నారు. కలగణన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఉద్యమంపై స్పందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇలా ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ ప్రకారమే కులగణన నిర్వహించాలని, మార్పులు, చేర్పులు చేస్తే భవిష్యత్తులో పలు సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.ప్రస్తుతం రిజర్వేషన్ కోల్పోతున్న కులాలలో కొన్ని ఉపకులాలను జత చేసి గణన చేయవద్దని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా ఉన్న 21 ఉప కులాలను బీసీల్లో చేరుస్తున్నట్టుగా వచ్చిన జీవోను పరిగణములోకి తీసుకుని గణాంకాలు చేస్తే ఇప్పటికే వెనుక బడిన బడుగు, బలహీన, మైనారిటీ, దళితలు మరో కొంత వెనుకపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కులగణనను దేశంలోనే ఆదర్శప్రాయంగా నితీష్ కుమార్ ప్రభుత్వం చేయడం అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లోనూ తాత్సారం పెట్టకుండా వెంటనే చేయాలన్నారు. ఎటువంటి మెలికలు లేకుండా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 1931 లో బ్రిటిష్ ప్రభుత్వం కులగణన నిర్వహించిందని మరలా నేటి ప్రభుత్వం నిర్వహించటం శుభపరిణామం అన్నారు. దమాషా లెక్కల ప్రకారం వెనుకబడిన బడుగు, బలహీన, దళిత, మైనారిటీ వర్గాల వారు విద్య, ఆర్థిక, సామాజిక హెూదాతో సాధికారిత సాధించగల్గుతామనే విషయాన్ని అధికారులు పాలకులు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, కార్యదర్శులు ఎన్ ఎస్పీ రాజు, మారం రవి కుమార్, నేతలు తెల్లమేకల యశ్వంత్, భాను, పఠాన్ అమానుల్లా ఖాన్, ఇబ్రహీం, రోహిత్, లోకేష్, సందిపూడి పూర్ణ, బాలకృష్ణారెడ్డి, ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండ సీతారాముల ఆలయానికి శంకుస్థాపన

- ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాగొల్లు గ్రామంలో అంబేద్కర్ నగర్ నందు శ్రీ కోదండ సీతారాముల ఆలయానికి మాజీ మంత్రి కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లేళ్లపల్లి లతా చంద్ర శేఖర్, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు తన్నీరు ధర్మరాజు, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ వై.మాధవి, గ్రామ వైసిపి అధ్యక్షుడు లేళ్లపల్లి చంద్రశేఖర్, కడియాల సుబ్బా రావు, లేళ్లపల్లి గోవిందు, వేణుగోపాల్, నరసింహనాయుడు, కోటేశ్వరరావు, కారసాల అంకమ నాయుడు, బాలకోటయ్య, టి.కోటేశ్వరరావు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరిశోధనా పద్ధతులపై శిక్షణా కార్యక్రమం ముగింపు సభ



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్ బాపట్ల పట్టణం ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 34 విస్తరణ శాస్త్రవేత్తలకు వ్యవసాయ కళాశాల బాపట్లలో విస్తరణలో నూతన పరిశోధనా పద్ధతులు అనే అంశంపై నవంబర్ 14, 15, 16 వరకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాలలోని వ్యవసాయ విస్తరణ విభాగం అధిపతి డాక్టర్ పి విజయ అభినందన వారి సిబ్బంది నిర్వహించారు. నేషనల్ రైస్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ కటక్ ప్రధాన శాస్త్రవేత్త డాఎజి ఏ కే కుమార్, డాఎ విశ్వజిత్ మండల్, సీనియర్ శాస్త్రవేత్త డాఎ సుదీప్ పాల్ మూడు రోజులపాటు శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విస్తరణ సైన్స్ లో పరిశోధన పద్ధతి యొక్క ప్రాథమిక అంశాలు శాంపిలింగ్ డిజైన్స్, ఎక్స్‌పెర్మెంటల్ డిజైన్స్, మెట ఎనాలసిస్, సోషల్ సిములేషన్ పద్ధతులు మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముగింపు సభ 16. 11. 2023 మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాఎ జి కరుణా సాగర్ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ మాట్లాడుతూ ఈ సెక్షన్ లో నేర్చుకున్న పద్ధతులను శాస్త్రవేత్తలు అవలంబించాలని సూచించారు. డాఎ పి. సుధాకర్ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల పరిశోధనా పత్రాలు రాయడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ అందజేశారు అసోసియేటెడ్ డాక్టర్ బి శ్రీనివాసరావు శాస్త్రవేత్తలను అభినందిస్తూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తే బాగుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది డా. రత్నకుమారి డా.రాధిక, డా.రవికుమార్ డా. రవిబాబు డా. రమాదేవి డా.జి శివ నారాయణ డా.టి ప్రశాంత్ కుమార్ డా.ఎం శ్రీనివాసరావు, డా. విజ్యోతి బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లిలో ఈనెల 14 తేదీ నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ పాలకురాలు ఏ.లక్ష్మీనరసమ్మ తెలిపారు. గురువారం మూడవ రోజున గ్రంథాలయ పితామహులైన స్వర్గీయ ఎస్‌ఆర్ రంగనాథన్ ఐఎంకి వెంకటరమణయ్య పాతూరి నాగభూషణం తదితర ప్రముఖులకు నివాళులు అర్పించారు. వీరు గ్రంథాల యం కోసం వారు చేసిన త్యాగాలను వివరించడం జరిగిందన్నారు. తదుపరి విద్యార్థులచే డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్టు నిర్వాహకురాలు ఏ.లక్ష్మీనరసమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి హాస్టల్ వార్డెన్ ఎం.రంగా లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దిశా యాప్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన చందోలు ఎస్సై రాజశేఖర్



పిట్టల వాని పాలెం మేజర్‌న్యూస్:మండల పరిధిలోని రెడ్డిపాలెం సెంటర్ నందు బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో చందోలు ఎస్సై రాజశేఖర్, మరియు సిబ్బంది "దిశ యాప్ స్పెషల్ డ్రైవ్" రెడ్డిపాలెం సెంటర్ నందు నిర్వహించారు. దిశ యాప్ మీవద్ద ఉంటే భద్రత తోడుగా ఉన్నట్లేనని పోలీసులు ప్రజలకు చెబుతున్నారు. చాలామంది సామాన్య ప్రజలు స్పందించి దిశ యాప్ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొంటున్నారు.





# వైసీపీ పునాదులు కదిలిస్తాం

- టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తే ప్రభంజనమే
- కందుకూరులో వైసీపీకి పరాభవం తప్పదు
- ప్రజాసమస్యలపై ఐక్యంగాపోరాటం చేస్తామన్న ఇరుపార్టీల నేతలు
- కందుకూరులో తెలుగుదేశం,జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం

కందుకూరు,మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ఐకమత్యంగా పనిచేసి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పునాదులు కదిలించబోతున్నామని తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు ప్రకటించారు. జగనాసుర పాలన అంతం కావడంతో పాటు రాష్ట్రం దశదిశ మార్చేలా ఉమ్మడి ప్రభుత్వ పాలన రాబోతుందని తెలిపారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం గురువారం సాయంత్రం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో జరిగింది. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు,మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పులి మల్లికార్జునరావు రెండు పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన నుంచి ప్రజలను రక్షించడం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పోరాడుతున్న తెలుగుదేశం పార్టీతో పవన్ కళ్యాణ్ జతకట్టడాన్ని ప్రతి ఒక్కరూ ఆహ్వానిస్తున్నారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ నేతలను ఎలా వేధిస్తున్నారో, రాష్ట్రాన్ని ఎలా దోచుకుంటున్నారో అందరికీ తెలుసన్నారు. రాష్ట్రానికి కొంచెం కూడా మంచి చేయలేని వైసిపి దద్దమ్మలు, పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం గురించి నోటికొచ్చినట్లు మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ప్రభంజనం తప్పదని నాగేశ్వరరావు అన్నారు. ముఖ్యంగా కందుకూరులో నియంతృత్వ ధోరణితో వ్యవహరించే ఎమ్మెల్యేకి అడ్డుకట్ట వేస్తామని, ప్రజా గ్రహంలో ఆయన కొట్టుకుపోక తప్పదని స్పష్టం చేశారు. ఇకనుంచి రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు కలిసిమెలిసి, పరస్పరం గౌరవించుకుంటూ, కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. ఇందుకు జనసేన పార్టీ నేతలను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. అధికార పార్టీ నుంచి జనసేన పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా అండగా నిలుస్తామని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ నియో జకవర్గ ఇన్చార్జ్ పులి మల్లికార్జునరావు మాట్లాడుతూ, తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం ఇకనుంచి ఉమ్మడి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇతర విషయాలను పక్కనపెట్టి రాబోయే ఎన్నికల్లో కేవలం గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఎస్సీలు, బీసీలు, ఇతర వర్గాల వారంతా వైసీపీకి వ్యతిరేకంగానే ఉన్నారని, వారందరినీ మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి గుణపాఠం చెప్పి తీరుతామని మల్లికార్జునరావు స్పష్టం చేశారు. ఇరుపార్టీల నేతలు, కార్యకర్తలు అంతా ప్రజల్లోకి వెళ్లి, జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలను ఇంటింటికి తిరిగి వివరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇరుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

## అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, మేజర్ న్యూస్: సంపదను సృష్టించి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేసి సమసమాజత్వాన్ని స్థాపించాలన్నదే తెదేపా ధ్యేయం అని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. "బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం గురువారం పంగులూరు మండలం గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆరికట్ల వారి పాలెం విచ్చేసిన ఎమ్మెల్యే రవికుమార్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికీ నీరు, పూర్ టు రిచ్, బీసీ రక్షణ చట్టం గురించి వివరిస్తూ గ్యారెంటీ నమోదు కరపత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్కరి భవితకు నమ్మకమైన







గ్యారెంటీ ఉంటుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ఇటీవల ప్రవేశపెట్టిన పథకాలను గ్రామంలోని ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించారు. ట్రైలర్ మ్యానిఫెస్టోకే సీఎం జగన్ కి చెమటలు పడుతున్నాయని, ప్రజల సంక్షేమం, అభివృద్ధి టీడీపీ పాలనతోనే సాధ్యమన్నారు. వైకాపా నేతలు పలువురు చంద్రబాబు ఇటీవల ప్రకటించిన హామీలు ఎలా సాధ్యం అంటూ వక్రభాష్యం చెబుతున్నారని, జగన్ రెడ్డి లా అప్పులతో కాకుండా పరిశ్రమలు స్థాపించి సంక్షేమం అభివృద్ధి రెండు ముందుకు తీసుకు వెళ్తారని స్పష్టం చేశారు తద్వారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో అమలు సాధ్యమేనని ఉద్ఘాటించారు.

### తెలుగుదేశం మేనిఫెస్టో భవిష్యత్తుకు భరోసా

చంద్రబాబునాయుడు మహానాడులో మహిళాశక్తిపేరుతో ప్రకటించిన హామీలన్నీ తెలుగింటి ఆడపడచుల్ని అన్నిరంగాల్లో ముందుండేలా ప్రోత్సహిస్తాయని చెప్పడం అతిశయోక్తికాదు. మహిళల భద్రత, భరోసా, వారి బంగారుభవిష్యత్ కు బాటలువేసేలా బాబు గారు మహిళాశక్తి పేరుతో పథకాలు ప్రకటించారు.మహిళల ఆర్థిక, సామాజిక, ఉన్నతికి తెలుగుదేశం ఎప్పుడూ ముందే ఉంటుందని అన్నారు. అమ్మకువందనం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి రూ.15 వేల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తామని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు రూ. 1500 చొప్పున వారి ఖాతాల్లో వేస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, ఉన్నం రవికుమార్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజల్లో ఉంటూ వారికి అండగా ఉందాం

## బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు

## ప్రజాక్షేత్రంలో అరాచక పాలనకు ముగింపు తప్పదు

## ప్రజా సమస్యల పరిష్కారానికే ఐక్య పోరాటం

## జనసేన సమన్వయకర్త విజయ్‌కుమార్

పర్చూరు, మేజర్ న్యూస్: మనమందరం నిత్యం ప్రజలతో ఉంటూ వారికి అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరిద్దాం అని శాసన సభ్యుడు అయిన బాపట్ల పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. స్థానిక రోటరీ క్లబ్ భవనంలో టిడిపి మరియు జనసేన సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ వైసీపీ నాలుగున్నర యేళ్ళ పాలనలో అన్ని వర్గాల ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ధ్వజమెత్తారు. కోటి ఆశలతో రాష్ట్ర ప్రజలకు వైసీపీకి అధికారం అప్పగిస్తే ప్రజల ను నరకయాతనకు గురిచేశారని మండి



పడ్డారు. ప్రజలంతా ప్రజా ప్రభుత్వం కోసం ఎదురుచూస్తున్నారని, వైసీపీకి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. రానున్న రోజులు మనవేనని, ప్రజలంతా మనవైపే ఉన్నారని, ప్రజల మధ్యే ఉంటూ వారి సంక్షేమం కోసం పోరాడదామని అన్నారు. అందరం కలిసి కట్టుగా ముందుకు సాగుదామని, ఐక్యంగా ప్రజా సమస్యలను పరిష్కారిద్దామని, పర్చూరు నియోజకవర్గంలో మరో సారి తెలుగుదేశం జనసేన పార్టీతో కలిసిజెండాలను ఎగురవేద్దామని ఆకాంక్షించారు. గుంటూరు ఛానల్ పొడిగింపుకు రూ.275కోట్లు మంజూరు చేశామని ఈ సందర్భం గా గుర్తు చేశారు. అరాచక పాలనను అంతమొందించి తెలుగుదేశం-జనసేన ఉమ్మడిగా పాలన చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి రెండు పార్టీల క్యాడర్ సమన్వయంతో విశేష కృషి చేద్దామనిఅన్నారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు అయితే రైతాంగాన్ని ఆదుకుంటూ రైతుకు, కౌలు రైతులకు 20వేల పెట్టుబడికి ఆర్థిక సాయం చేద్దామని, మార్టూరును రెవిన్యూ డివిజన్‌గా మార్చుదామని, కాపు కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసుకుందామని, దళితులకు ఉత్తమ స్థానం కల్పిద్దామని, బీసీలు, మైనార్టీల అభివృద్ధికి పాటుపడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కలసి పనిచేద్దాం - సైకోను గద్దె దింపుదాం

## టిడిపి, జనసేన సంతనూతలపాడు ఆత్మీయ సమావేశం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పేర్నమిట్టలోని పాలకేంద్రం వద్ద మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన తెలుగుదేశం -జనసేన ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ



ఇంచార్జి బి.ఎన్. విజయ్ కుమార్, సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరి బాబులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, రాష్ట్ర జనసేన పార్టీ సెక్రటరీ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు మండవ రంగరావు, రాష్ట్ర జనసేన పార్టీ శిక్షణ చైర్మన్ ఈదర హరి బాబు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్,



బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి, ఇరు పార్టీల మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, మండవ జయంత్ బాబు, తేళ్ళ మనోజ్ కుమార్, మలగా రమేష్, ఎంపీటీసీ కృష్ణ, మండల నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## 'వ్యర్థాల నిర్వహణ, రీ సైక్లింగ్, పర్యావరణంపై సదస్సులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్






ఒంగోలు, మేజర్‌న్యూస్: వ్యర్థపదార్థాలుగా పేర్కొంటున్నవి ఎప్పటికీ వ్యర్థాలుగానే మిగిలి పోయి పర్యావరణానికి హానికరంగా పరిణమించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. ఈ దిశగా వాటిని రీసైక్లింగ్ చేసుకుని మానవాళికి ఉపయోగకరంగా మార్చుకోవడంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణం' అనే అంశంపై ఆంధ్రకేసరి యూనివర్శిటీ (ఒంగోలు) జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సంస్థ (ఎన్.ఐ.ఎం.ఎస్.ఎం.ఈ-హైదరాబాదు) వారు ఒంగోలులోని ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సులో తొలిరోజు గురువారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి అంతర్జాతీయ కాన్ఫరెన్స్కు ఒంగోలు నగరం ఆతిధ్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. వ్యర్థాల నిర్వహణలో స్కాండివేనియా దేశాలు మెరుగైన విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. ఈ అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో వ్యక్తమైన సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పరిపాలనా వ్యవహారాలలో అమలు చేసేలా జిల్లా యంత్రాంగం తరపున చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటించారు. ఈకాన్ఫరెన్స్ ఆంధ్రకేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఎం.అంజిరెడ్డి, రీసస్టెయిన బులిటీ సంస్థ ఎం.డి. మరియు సి.ఈ.ఓ. ఎం. గౌతమ్ రెడ్డి, ఎన్.ఐ. -ఎం.ఎస్.ఎం.ఈ. డైరెక్టర్ జనరల్ ఎస్. గ్లోరీ స్వరూప, ఎఫ్.ఎస్.ఎం.ఈ. ఉపాధ్యక్షులు వై. విద్యాసాగర్, ఆయా అంశాలపై ప్రసంగించడానికి వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రముఖులు శారాపేట్రీసర్(డెన్మార్క్),ఎస్. ఉమేశ్వర (మలేషియా), శాంతలింగం సయాం టన్ (శ్రీలంక), ఆంధ్రకేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ బి. హరిబాబు, ఎన్.ఐ. -ఎం.ఎస్.ఎం.ఈ. కాన్ఫరెన్స్ డైరెక్టర్లు కె.సూర్యప్రకాష్‌గౌడ్, కోటేశ్వరరావు, పలువురు పర్యావరణ పరిరక్షకులు, జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం.బి.శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పాల్గొన్నారు. వ్యర్థాల నిర్వహణకు అందుబాటులో ఉన్న మార్గాలు, రీసైక్లింగ్‌లో వస్తున్న నూతన టెక్నాలజీ గురించి ఆయా రంగాల ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి:జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశించారు. ఒంగోలు సబ్ డివిజన్‌లోని ఒంగోలు వన్ టౌన్, టూ టౌన్, తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రత్యేకించి గ్రేవ్, ఎలక్షన్ కేసులు, పలు షీట్స్, పి.డి యాక్టు, ల్యాండ్ సంబంధించిన కేసులు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ కేసులు, ఇతర అంశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం డిఎస్పీ, సిఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ గ్రేవ్ యు.ఐ కేసులను సత్వరమే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మర్డర్ కేసుల, ఫోక్సో/రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్నిపెంచి సరైన సాక్ష్యాధారాలు సేకరించి నేరస్థులకు శిక్ష పడేలా కృషి చెయ్యాలని, దొంగతనాల కేసులల్లో టెక్నాలజీ ఉపయోగించి కేసులను ఛేదించాలని, ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెంచాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పి.డి చట్టం ప్రకారం చర్యలు తీసుకొనుటకు ప్రతిపాదనలు పంపాలని, ల్యాండ్ సంధించిన కేసులలో పూర్తి సాక్ష్యాధారాలతో నిందితులను అరెస్ట్ చేయాలని తెలిపారు. షీట్స్ లోని నిందితులకు తగిన శిక్షపడే విధంగా చూడాలని, తీవ్ర నేరాలకు పాల్పడే వ్యక్తులపై, పాతనేరస్థులపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ నారాయణ స్వామి రెడ్డి, డిఎస్‌బి డిఎస్పీ బి.మరియాదాసు, డిసీఆర్‌బి సిఐ ధర్మేంద్ర బాబు, ఒంగోలు వన్ టౌన్ సీఐ యం లక్ష్మణ్, ఒంగోలు టూటౌన్ సీఐ ఎస్. జగదీశ్,ఒంగోలు తాలూకా సీఐ భక్తవత్సలరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# ఇండోర్ సబ్ స్టేషన్‌కు బాలినేని శంకుస్థాపన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 11వ డివిజన్ క్లవ్ పేట నందు 23/11కేవీ ఇండోర్ సబ్ స్టేషన్‌కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ గతంలోనే నిర్మాణం చేయవలసి ఉందని అయితే స్థల సేకరణ విషయంలో జాప్యం జరిగిందన్నారు. స్థానికులకు సబ్ స్టేషన్ వలన ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఇండోర్ సబ్‌స్టేషన్ నిర్మించడం జరుగుతుందని, దీనికోసం ఆరున్నర కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఈ సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిగా అధికారులను కోరారు. గతంలో కూడా మన ఒంగోలు పట్టణంలో రాజీవ్ కాలనీ, అంజయ్య రోడ్డు ఏరియాలో అండర్ గ్రౌండ్ లైన్ల కోసం 63కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేయడం జరిగిందని తెలియజేశారు.

# కిట్స్‌లో విద్యార్థినిలకు పిసిఓఎస్‌పై అవగాహన




మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రోజున పిసిఓఎస్‌పై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా ప్రముఖ నిపుణులు డాక్టర్ కే.శ్రీలక్ష్మీ కళ్యాణి గైనకాలజిస్ట్ విద్యార్థినులతో వచ్చే పిసిఓఎస్ గురించి అవేర్నెస్ ప్రోగ్రాం వారిచే నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి అవేర్నెస్ కార్యక్రమం విద్యార్థినులకు చాలా ముఖ్యమైన తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన మెడి కెమికల్స్ ఆర్ఎస్ఎం చీరాల ప్రసాద్‌కి, మార్కాపురం ఎమ్మార్వో తాలూరి రాంబాబుకి, కిట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ ఏ.అమృతవలి, సిహెచ్ మల్లారెడ్డి,రంగస్వామి, ఉపాధ్యాయఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మప్రచార వారోత్సవాలలో నారాయణస్వామి ఉత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజల సౌభాగ్యం కోసం హిందూ దేవస్థానంలో సంస్కృతి సంప్రదాయాల వ్యాప్తికోసం రాష్ట్ర దేవాదాయశాఖ సూచనల మేరకు ధర్మప్రచార వారోత్సవాలలో భాగంగా గురువారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ మీద పూలమాలలతో అలంకరణ చేసిన పీఠంపై పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసిన శ్రీనారాయణస్వామిని ప్రతిష్టించి స్థానిక శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నుండి పూజలు చేసిన అనంతరం దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు సభ్యులు పట్టణంలోని పలుదేవస్థానంల అధ్యక్షులు, కార్యనిర్వాహకులు, పురప్రముఖులు పలువురు భక్తులచే దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ, యం.ప్రసాదశర్మల ఆధ్వర్యంలో అర్చక బృందం పూజలు నిర్వహించి కర్పూరహారతులు ఇచ్చి అనంతరం శ్రీనారాయణస్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా మేళతాళాలు





బాణసంచా వెలుగుల మధ్య భక్తుల నారాయణ నామస్మరణలతో మహిళా భక్తులు విష్ణుసహస్ర నామాలు గోవిందనామాలు చదువుతూ సామాజిక ధర్మాన్ని తెలియజేస్తూ ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భక్తజన సందడితో కోలాహలంగా నారాయణస్వామి గ్రామోత్సవం నిర్వహించి భక్తులకు దేవస్థానం వారు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మార్టూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎటువంటి అవినీతి లేకుండా పారదర్శకంగా ప్రజలకు చేరువేయటమే ప్రభుత్వ లక్ష్యమని మండల జెసిఎస్ కన్వీనర్ గర్నెపూడి రవిచంద్ర (సన్నీ) అన్నారు. ఈ మేరకు గురువారం నాగరాజుపల్లి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం గ్రామ సర్పంచ్ నేతృత్వంలో జరిగింది. ప్రతి గడపకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల క్యాలెండర్ అందజేశారు. కుటుంబానికి సంక్షేమ పథకాల రూపంలో ఎంత లబ్ది చేకూరింది అనే విషయాన్ని ప్రజలకు వివరించారు. మరల ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే మరెన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చూడతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేసియస్ కన్వీనర్ సన్నీ, మండల అధ్యక్షులు పఠాన్ కాలేశావలి, ఎంపీపీ బాబు నాయక్ మండల ఎస్సీ సెల్ నాయకులు అట్లూరి సుకుందరావు, కారుచోలా సులేమాన్, గ్రామ సర్పంచ్ నాగేంద్రబాబు, మైలా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# 'మా నమ్మకం నువ్వే జగనన్న'లో కౌన్సిలర్ సుభాషిణి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని అర్బన్ కాలనీ సచివాలయం పరిధిలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' అనే కార్యక్రమంను 14వ వార్డు కౌన్సిలర్ నాసరి సుభాషిణి భర్త నాసరి శ్రీనివాసులు, కన్వీనర్ షేక్ అబ్దుల్ రెహ్మాన్, గృహ సారథులు, వాలంటీర్స్ అందరూ కలిసి ఇంటింటికి తిరికి జగనన్న ప్రవేశ పెట్టిన పథకాల గురించి జగనన్న చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరిస్తున్నారు.

# అమ్మ ఆశ్రమానికి విరాళం అందజేత



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు డాక్టర్ గుంటూరు శివ శంకరరావు జొన్నతాళి డాక్టర్ జ్ఞాపకార్థం వారి భార్య అన్నపూర్ణమ్మ అమ్మ ఆశ్రమం నూతన భవనానికి రూ.10 వేలు విరాళంగా అందజేశారు. అనంతరం అమే మాటాడుతూ ఆశ్రమానికి మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించిన ఎంపీపీ బెల్లం సత్యనారాయణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలు పేదరికంతో ఉండకూడదని ఉద్దేశంతో సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికి ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఎంపీడీవో కె.జలాజాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరుపాడు గ్రామంలో ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల నివేదికను బోర్డ్ ఆవిష్కరణ కార్యక్రమంలో చేపట్టారు. ఈ గ్రామంలో ఏఏ శాఖకు ఎంతెంత నిధులు గ్రామానికి అభివృద్ధికి ఖర్చుపెట్టి వివరాలు ఆయా సచివాలయ సిబ్బంది చదివి వినిపించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇళ్ల స్థలాలు లేని ప్రజలకు ఒకటిన్నర స్థలం ఇచ్చి 1,80,000 ఇంటి నిర్మాణం కూడా చేపట్టేందుకు ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల సచివాలయ కన్వీనర్ టి.రామచంద్రయ్య, వైసీపీ నాయకులు పాలడుగు వీరయ్య చౌదరి, కంచర్ల ప్రసాద్, నోడల్ అధికారిగా అంజలీదేవి పాల్గొన్నారు.

## వ్యర్థాలకు నిలయంగా విలువైన ప్రభుత్వ స్థలం

- పట్టించుకోని పాలకులు అధికారులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో స్థానిక బస్టాండ్ ఎదురుగా విలువైన ప్రభుత్వస్థలం వ్యర్థపదార్థాలకు నిలయంగా మారి పాదచారులు వాహనదారులు ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతూ దుర్గంధమైన వాసనతో అల్లాడుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు గాని అధికారులు పట్టించుకోకపోవడంపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సిఎస్ పురం పట్టణంలో నడిసెంటర్లో బస్టాండ్, స్థానిక పోలీసుస్టేషన్ ఎదురుగా అత్యంత విలువైన ప్రభుత్వస్థలంలో గ్రామానికి ఉపయోగపడే భవనం నిర్మించి ఆక్రమణకు గురికాకుండా చెత్తచెదారాలు వేయకుండా పాలకులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని వ్యర్థాలను వేయకుండా మలమూత్ర విసర్జన చేయకుండా తగిన చర్యలు తీసుకుని విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఉపయోగంలో తీసుకురావాలని అంతేకాకుండా ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, గ్రామస్థులు బస్సుల కోసం నిలబడి దుర్గంధ వాసనకు తట్టుకోలేక తీవ్రఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ స్థలంలో వ్యర్థపదార్థాలు వేయకుండా తగినచర్యలు తీసుకుని ప్రభుత్వ భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## 19న జాతీయ మహిళా దినోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రంథాలయ వారోత్సవాలు, స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భాలను పురస్కరించుకుని ఈనెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక కోర్టు సెంటర్‌లోని కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ తెలియజేశారు. మహిళాభ్యుదయ సమితి, నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా న్యాయవాది, సమాజ సేవకురాలు ఎన్.దేవకుమారి, ప్రముఖ గాయని, నరసం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మున్నంగి రాజకుమారిలను విశిష్ట మహిళలుగా సన్మానించనున్నట్లు ఆమె తెలిపారు. గ్రంథాలయ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి, ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి, సింహాద్రి జ్యోతిర్మయి, మారేపల్లి సూర్యకుమారి తదితరులు అతిథులుగా పాల్గొంటారు.

# నాలుగు లక్షల దిశ యాప్ డౌన్లోడ్



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల జిల్లాలో పోలీస్ శాఖ నాలుగు లక్షల మొబైల్ ఫోన్ లను టచ్ చేసింది.దిశ యాప్ ను వాటిల్లో పొందుపరిచింది. మహిళలకు భద్రత,భరోసా కల్పిస్తామని వారిలో కొండంత ధైర్యాన్ని నింపింది. జిల్లా వ్యాప్తంగా ఏడాదికాలంగా ఈ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతుంది. ఎస్పీ వకుల్ జిందాల్ సారధ్యంలో ఈ చట్టంపై అవగాహన కల్పించడంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే మహిళల్ని వెంటాడి వేధించే వారిని రఫ్ఫాడించేందుకు నడుంబిగించింది. దిశ చట్టాన్ని అస్త్రంగా ఉపయోగించేందుకు పోలీస్ సిబ్బందికి తగిన తర్ఫీదును ఇస్తున్నారు. మహిళలకు భరోసా కల్పించే దిశ పై అవగాహన పెంచే విధంగా చర్యలుచేపట్టారు. ఎస్పి వకుల్ జిందాల్ పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం పెద్ద ఎత్తుననిర్వహి ంచారు. ఈ ఒక్కరోజే 16 వేల దిశ యాప్‌లను డౌన్లోడ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నాటినుండి సుమారు నాలుగు లక్షల మొబైల్ ఫోన్లలో దిశా యాప్ పొందుపరిచారు. ఈ విషయంలో రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. కట్టుదిట్టం గా ఈ చట్టాన్ని అమలు చేసేలా పోలీ సులతో ప్రత్యేకంగా నిరంతరం చర్చిస్తున్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లో ఈ కార్యక్రమం దిగ్విజయంగా అమలు జరుగుతోంది. పలు ప్రాంతాల్లో దిశ చట్టం పై ప్రజలకు అవగాహన పెంపొం దించే విధంగా, మహిళలు దిశ యాప్ ను వినియోగించే విధంగా తగిన అవగాహన కల్పించేలా ఈ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమం

### రాష్ట్రంలోనే దిశ యాప్ లో బాపట్ల ఫస్ట్

సత్ఫలితాల దిశగా ముందుకు దూసుకెళ్తుంది. ఈ చట్టం వల్ల ఉపయోగాలను పూర్తి స్థాయిలో తెలియజేసే విధంగా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని ఎస్పీ జిందాల్ అన్నారు. దిశ పై మంచి స్పందన వస్తుందని అన్నారు. అంతే స్థాయిలో ఫలితాలు కూడా ఉండాలని అన్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకోలేక అనేక మంది బాధిత మహిళలు అల్లాడిపోయిన సంఘటనలు గతంలో ఎన్నో సందర్భాల్లో వెలుగులోకి వచ్చాయి. అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దిశ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. ఈ చట్టాన్ని విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. దిశ చట్టం ప్రాధాన్యతను తెలియజేయడం లో పోలీసు శాఖతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు అందరూ భాగస్వాములు కావాలని ఎస్పి వకుల్ జిందాల్ కోరారు.

# పేదల అబివృద్దే ప్రభుత్వ ధ్యేయం: మండల ఉపాధ్యక్షుడు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పేదల అబివృద్దే ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నాం అని మండల ఉపాధ్యక్షులు రామరాజు అన్నారు. మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో గురువారం రాష్ట్రానికిజగనన్న మరల ముఖ్యమంత్రి గా ఎందుకు కావాలి అనే కార్యక్రమం మండల కన్వీనర్ లీలా శ్రీనివాస రెడ్డి అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు రామరాజు మొదట పంచాయితీ కార్యాలయ సమీపంలో పార్టీ జండా ఆవిష్కరించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా ప్రజలు పొందిన సంక్షేమాన్ని తెలియజేసారు. నవరత్నాల పథకాల అమలు నూరు శాతం అమలు పరిచే ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు.మ్యానిఫెస్టో ని ప్రతి ఒక్క నాయకుడు మాత గ్రంధాలుగా భవిస్తూ ముందుకు సాగుతున్నాం అన్నారు.రాబోవురోజుల్లో జగన్మోహన్ రెడ్డి ని మరల ముఖ్యమంత్రి గా చేస్తే ప్రతి పేదవాడి కల సాకారం అవుతుంది అన్నారు. పేదవాడి సొంతింటి కల నిజం చేయటం ఒక్క వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యం అయ్యింది అన్నారు. కోట్ల రూపాయలు ప్రజా అవసరానికి గ్రామ అబివృద్ధికి మంజూరు చేసినఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుంది అన్నారు. బాపట్ల జిల్లా సాధనలో బాపట్ల అబివృద్ది లో ఇప్పటి వరకు మనం చూడని అబివృద్ది కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది అన్నారు. అబివృద్ధికి సాక్ష్యం బాపట్ల అనేది ఒక మచ్చుతునక అన్నారు. రాబోవు రోజుల్లో వైసీపీ ని ప్రజలు ఆదరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షుడు కృపానందం, మండే విజయ్, గంగరాజు, సర్పంచ్ కుంతం అనుషా ప్రసన్న, సీతయ్య, రాజేష్, వెంకటేశ్వర రెడ్డి,సురేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయం ఏటీఎం మోడల్‌ను పరిశీలన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు, ఆలకాపురం, పిట్టలవానిపాలెం ,తదితర గ్రామాల్లోసేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తున్నా పకృతి వ్యవసాయం పొలాలను బాపట్ల జిల్లా డిపిఎం వాణిశ్రీ ఆధ్వర్యంలో ఏఐసిఎన్పి టీం ఏటీఎం మోడల్ చూడడం జరిగింది.కొంతమంది రైతుల నుండి ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారైతులను కలసి మాట్లాడించారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర ,ధర్మేంద్ర ,ఇర్ఫాన్ ,వెంకట్రావు,శ్రీవల్లి,ఎన్ ఎఫ్ఎఫ్ఎ యూనిట్ ఇంచార్జి ఎల్ త్రీ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విశ్వ కళాభారతి కవి సమ్మేళనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: విశ్వ కళాభారతి వార్షికోత్సవంతో పాటు కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఒంగోలులోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ వెల్లడించారు. పద్య కవులు నారాయణం బాలసుబ్రహ్మణ్యం, ఎం.నాగ కుమార శర్మ, డి.రామాచార్యులు, డివిఎం సత్యనారాయణ, మాగంటి శ్రీరామ మూర్తి, తిక్కనకు పద్య నీరాజనం సమర్పిస్తారు. గో వృషభ విలాపంపై కవి సమ్మేళనంలో పలువురు కవులు పాల్గొంటారు. పద్య సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షులు చదలవాడ లక్ష్మీ నరసింహా రావు, డాక్టర్ చుంచు చలమయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. ఆది లక్ష్మీ, ఉప గ్రంథ పాలకురాలు బి.కోటేశ్వరి, డి.శివ జ్యోతి, అనూష, పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఎంవిఎస్ శాస్త్రి తదితరులు పాల్గొంటారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# బిసి రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి



భట్టిప్రోలు మేజర్ న్యూస్: బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని ఎంఎస్ఆర్ కళ్యాణమండపం నందు శనివారం జరగనున్న బీసీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి రాయన ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పులిమి డోల శివకుమార్ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి దీపాల శివప్రసాద్ పిలుపునిచ్చారు గురువారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శనివారం జరగబోయే బిసి రౌండ్ టేబుల్ సమీక్ష సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి, వామపక్షాలు, బి ఎస్ పి, నవతరం పార్టీ, బీసీ సంక్షేమ సంఘం, జై భీమ్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ మరియు ఇతర పార్టీలు, బీసీ ప్రజాసంఘాలు, కులవృత్తుల సంఘాలు, పాల్గొంటున్నాయన్నారు. ఈ బీసీ అఖిలపక్ష సమావేశం నవంబర్ 18వ తేదీ బాపట్ల జమ్ములపాలెం ఓవర్ బ్రిడ్జి సమీపంలో గల ఎం ఎస్ ఆర్ కళ్యాణమండపం నందు బీసీ రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంధన్నారు. వేమూరు నియోజకవర్గంలోని నియోజకవర్గ కమిటీ సభ్యులు, నియోజకవర్గంలోని వివిధ హోదాలలో ఉన్న బీసీ సోదరులు, బీసీ సంఘాల వారు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు బట్టు మల్లికార్జునరావు రజక సంఘం నాయకులు పెదలంక సుబ్బారావు గౌడ సంఘం నాయకులు యార్లగడ్డ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల, ప్రకాశం లకు మోనేటరింగ్ కమిటీ సభ్యులుగా జంగం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రెస్ క్లబ్‌లో బాపట్ల, ప్రకాశం జిల్లాల కు మోనేటరింగ్ (పర్యవేక్షణ)కమిటీ సభ్యులుగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి జంగం రాజశేఖర్ ని ( రిటైర్డ్,జిల్లా పరిషత్ సి ఈ ఓ, ప్రకాశం జిల్లా) నియమించటం జరిగింది. ఈ సందర్భంగా జంగం రాజశేఖర్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ అంటే సామాజిక న్యాయం మరియు ఆర్థిక విముక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతంలో నుంచి పుట్టిన పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సామాజిక న్యాయం మరియు ఆర్థిక న్యాయం జరగాలంటే బహుజనులు మన ఓటు మన వేసుకుని మన పార్టీని అధికారంలోకి తెచ్చుకుంటే అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు ప్రభాకర్ , జిల్లా ఇంచార్జ్ చిర్రా భగత్ సింగ్, నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చెర వినయ్ రాజు ,పట్టణ అధ్యక్షులు గండికోట నాగరాజు పాల్గొన్నారు.

# 18న మండల సమావేశం



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వెలి గండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మి అధ్య క్షతన ఈనెల 18వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, హాజరు కావాలన్నారు. మండల స్థాయి అధికారులు శాఖల వారీగా పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలన్నారు.

# దివ్యాంగునికి ఆర్థిక సహాయం

మార్కాపురం, మేజర్‌న్యూస్: తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏకాశి రాముడు అనే దివ్యాంగునికి, మార్కాపురం పట్టణంలోని కమల స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థుల చేతులమీదుగా ఆర్థిక సహాయాన్ని ఏకాశి రాముడుకు అందజేశారు. ఏకాశి రాముడు అంగవైకల్యంతో ఉన్నప్పటికీ, పట్టుదల కృషి తోటి అనేక రంగాల్లో రాణిస్తూ పదిమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచాడు. చేతులు లేక పోయినా, కాళ్లతోనే మ్యూజికల్ డ్రమ్స్ వాయించడం, డాన్స్ వేయడం, బొమ్మలు గీయడం వంటి కలలో రాణిస్తూ పదిమందికి ఆదర్శప్రాయంగా ఉంటున్నారు. ఈ సందర్భంగా ఏకాశి రాముడు మాట్లాడుతూ అంగవైకల్యం తన లక్ష్యానికి ఏమాత్రం అడ్డు కాలేదని, లక్ష్యం చేరేందుకు నిరంతరం కృషి చేశానని పేర్కొన్నారు. అన్ని అవయవాలున్న మీరు నాకన్నా గొప్పగా అనేక రంగాల్లో రాణించాలని స్ఫూర్తిని ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పుల్లయ్యతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహశీల్దార్‌ను కలసిన బేరి వైశ్యులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట ప్రభుత్వం జి.ఓ. ఏం.ఎస్.నంబర్ 25 ప్రకారం బిసి-డిలో చేరుస్తూ ఈనెల 10వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.విడుదల చేసి నందుకు కృతజ్ఞతగా గిద్దలూరు నగర పంచాయతీలోని



బేరి వైశ్యులు గిద్దలూరు మండల తహశీల్దార్ సిరా రమయ్యను మర్యాద పూర్వకంగా కలసి జి.ఓ కాపీని అందించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ శుభ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికు, నియోజక వర్గ ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు శుభాకాంక్షలు తెలియ చేసి తమ ఆనందాన్ని ఆయనతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బేరి వైశ్య సభ్యులు సురాని వెంకటేశ్వర్లు, సురాని వెంకట రమణ, పప్పు రజేశ్వరయ్య, పి.రాజేశ్వరయ్య, రాజేంద్ర, బి.ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వలీమాలో ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో టీడీపీ కార్యకర్త షేక్ మహబూబ్ వలి కుమారుడు చి.మౌలాలి వలీమా కార్యక్రమంలో గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వరుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టలో ఎంపీపీ దంపతులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొదల కుంటపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన శ్రీసరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గిద్దలూరు ఎంపీపీ దంపతులు కడప లక్ష్మీ, వంశీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

# రాష్ట్రాభివృద్ధికి జగనన్నే సీఎం కావాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చి జగనన్నే తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఆ పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలనే కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక 30వ వార్డులోని ఉజిలిపేట సచివాయలంలో కౌన్సిలర్ కంపా అరుణ్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక చేయూతనందించేందుకు, రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొనిగల జైసన్‌బాబు, కోండ్రు బాబ్జి, సల్లూరి అనిల్, కోలా శివ, కాగితాల ప్రకాష్, కీర్తి వెంకటరావు, బత్తుల అనిల్, కలవకూరి సతీష్, తన్నీరు రమణయ్య, కుంచాల దేవుడు, కట్టా




రాము, కొమ్మూరి రాజేష్, వల్లూరి వెంకటస్వామి, తలకాయల సుధీర్, మున్సిపల్ డీఈ పి యేసయ్య, తదితర వైసీపీ నాయకులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి అనే నినాదంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పాలనలో అందరూ సుఖశాంతులతో ఉన్నారని వైసీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మండల వైసీపీ నాయకులు నాగూర్ యాదవ్ అన్నారు.




మండలంలోని రామగోపాలపురం సచివాలయ పరిధిలో జగనన్నే మళ్ళీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాతపూడి సుకుమార్ అధ్యక్షతన గురువారం జరిగింది. కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పాలన ఎంతో అద్భుతమైనదని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రాష్ట ప్రజలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సేవలు, సంక్షేమ పథకాలు ఎన్ని పొందారు తెలియజేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగనన్న అనే డిజిటల్ బోర్డును ఎంపీడీవో సుకుమార్ సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎలుక నారాయణ యాదవ్, మండల జేఏస్ కన్వీనర్ పొల్ల సుబ్రహ్మణ్యం, వెంకట్రామయ్య, వెంకట్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కే.విజయభాస్కర్ రెడ్డి, పద్మజ, వాలంటీర్స్ పాల్గొన్నారు.

# చిన్నబాబుని పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలోని మణికేశ్వరం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న గండి అంజయ్య కుమారుడు చిన్నబాబు ఇటీవల ప్రమాదంలో గాయపడి శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ గురువారం ఉదయం వారి నివాసానికి వెళ్లి చిన్నబాబుని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# పోటీతత్వంతో విజ్ఞానం పెంచుకోవాలి



చీరాల, మేజర్‌న్యూస్: విద్యార్థులు పోటీతత్వంతో విజ్ఞానాన్ని పెంపొం దించు కోవాలని ఎ నాగవీర భద్రాచారి సూచించారు. గ్రంధా లయ వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత అనే అంశంపై వక్తృత్వం, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయనిర్ణేతలు అయిన ఏ నాగవీర భద్రాచారి, గొట్టిపాటి లక్ష్మీ, రాణిమ్మలు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని వాటిని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నతిగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్ రంగనాథ్‌లకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, ఎస్ సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక శాఖ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథ పాలకుడు పీ.వీ.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులైన పాతూరు నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్సార్ రంగనాథన్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రంధా పాలకుడు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పైన తెలిపిన స్వాతంత్ర సమరయోధులు గ్రంథాలయానికి ఎనలేని సేవలు



చేశారని, వారిని గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం గ్రంథాలయంలో విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో మండల పరిధిలోని తర్లుపాడు, మీర్జా పేట, చెన్నారెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు, స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం జరుపబోయే క్విజ్ పోటీలో కూడా మండల స్థాయి నుండి విద్యార్థి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఉపాధ్యాయులను, గ్రామ పెద్దలను, విద్యార్థిని విద్యార్థులను గంధ పాలకుడు పివి సుబ్బారెడ్డి కోరారు.

# రాష్ట్ర ప్రజల భవిషత్తుకు బాబు గ్యారంటీ

చీరాల, మేజర్ న్యూస్: తెలుగుదేశం అధికారంలోకి వచ్చి రాష్ట్ర పాలన చేపడితే ప్రజల భవిషత్తు ఉన్నతంగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. భవిషత్తుకు బాబు గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగాగురువారం స్థానిక 9వ వార్డులో నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు టిడిపి



మ్యానిఫోస్టో కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న అధికార పార్టీని ఇంటికి పంపే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు, నర్రా తిరుపతయ్య, షేక్ బాజి, కోండ్రు రత్నబాబు తదితర నాయకులు, బూత్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొట్టిపాటి ఔదార్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి కలవకూరు రహదారిలో ఇటుక బట్టీల వద్ద రెండు బైకులు ఢీకొని ఇరువురు గాయపడిన సంఘటన గురువారం



మధ్యాహ్నం జరిగింది. అదే సమయంలో అద్దంకి నుంచి అంబటిపూడి వెళు న్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కారు ఆపి క్షతగాత్రులకు తన సిబ్బందితో ప్రధమ చికిత్స చేయించారు. 108 అంబులెన్స్ కు సమాచారం ఇచ్చి అక్కడే వేచి ఉన్నారు. అంబులెన్స్ వచ్చిన తర్వాత క్షతగాత్రులను అంబులెన్స్ లో ఎక్కించి అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు పంపించి ఔదార్యం చాటుకున్నారు.

# చీమకుర్తి నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా 'రాజ్యలక్ష్మి'

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి నూతన మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గోపురపు రాజ్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను ప్రత్యేక ఎన్నికల అధికారి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ బి.జాలిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌన్సిల్ సమావేశంలో 20 మంది కౌన్సిల్ సభ్యులకు గాను 17 మంది కౌన్సిల్ సభ్యులు హాజరైనారు. చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ వైఎస్సార్‌పార్టీ అభ్యర్థి గోపురపు రాజ్యలక్ష్మిని, 6వ వార్డు కౌన్సిలర్ మేకల సులోచన, 16వ వార్డు కౌన్సిలర్ ప్రతిపాదించగా, 17వ వార్డు కౌన్సిలర్ ఆముదాలపల్లి ప్రమీల బలపర్చటంతో, ఇతర అభ్యర్థులెవరూను పోటీలో లేనందున గోపురపు రాజలక్ష్మిని చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రత్యేక ఎన్నికల అదికారి, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ.,బి.జాలిరెడ్డి ప్రకటించారు, అనంతరం గోపురపు రాజ్యలక్ష్మిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షను సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





**– అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే టిజేఆర్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి......**

చీమకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన గోపురపు రాజ్యలక్ష్మి అబినందన సభకు ఎమ్మెల్యే టిజేఆర్ సుదాకర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టరు.బూచేపల్లి శివప్రసాదు రెడ్డి హాజరై చీమకుర్తి పట్టణాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టరు.బి.జవహర్ జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# కా.ఎన్.శంకరయ్య మృతికి నివాళులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: సిపిఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర ఉద్యమ నిర్మాత, సిపిఐ(ఎం) మాజీ పోలీట్ బ్యూరో కామ్రేడ్ ఎన్. శంకరయ్య సంతాప సభ స్థానిక సుందరయభవన్‌లో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. నిన్న మరణించిన ఎన్. శంకరయ్య చిత్రపటానికి తొలుత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు వై సిద్దయ్య మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు ఉద్యమ వైపు వచ్చి తర్వాత తమిళనాడు రాష్ట్రంలో కార్మిక, కర్షకఉద్యమాలను నిర్మించారని చెప్పారు. దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తిలో శంకరయ్య పాత్ర మరవలేనిదని అన్నారు. జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు జాలా అంజయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న ఆయనను ప్రభుత్వాలు 8సంవత్సరాల పాటు జైళ్లలో నిర్బంధించాయన్నారు. మూడుసార్లు శాసనసభ్యునిగా ఎన్నికై ప్రజాసేవ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి జి.రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కే.రమాదేవి, పి.కల్పన, వి.బాలకోటయ్య, జిల్లా నాయకులు, కేవ్ బాబు, సిహెచ్ వినోద్, యం.ఎల్.వి.ప్రసాద్, నగర నాయకులు తంబి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# సంక్షేమం అందాలంటే జగన్ రావాలి

## ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే రావాలని ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం చీమకుర్తి మండలంలోని మంచికలపాడు సచివాలయ పరిదిలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమానికి సర్పంచ్ పెరికల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి



యద్దనపూడి శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు తన వారికి సంక్షేమం అందించాలని అధికారులను ఆదేశించారని, కాని ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం తనకు ఓటు వేయనివారికి కూడా ఇకపై తాను ముఖ్యమంత్రినే కాబట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారని తెలిపారు. ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. తొలుత గ్రామాల ప్రగతి నివేదిక ఫ్లెక్సీలను ఆవిష్కరించి, పార్టీ జెండాను ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ఆవిష్కరించి, ప్రతి గడపకూ వెళ్లి గత ప్రభుత్వం ఇస్తానన్న హామీలు, జగనన్న నెరవేర్చిన హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరికల నాగేశ్వరరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి అత్యాల అంకయ్య, ఓబుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పొన్నపల్లి సుబ్బరావు, అంజయ్య, వెంకటేశ్వరరెడ్డి, జడ రాజు, సుగుణరావు, మాగులూరి రాజేష్, మరియదాసు, అత్యాల కౌశిక్, వైఎస్సార్‌పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి జనసేన కలయిక విజయానికి నాంది

## ఉత్సాహంగా సాగిన తెదేపా-జనసేన పార్టీల నియోజకవర్గ ఆత్మీయ సమావేశం



అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల పొత్తు రాజకీయ ప్రయోజనాల కోసంమో, పదవుల పంపకాల కోసమో కాదని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం, వైసిపి పాలనలో అంధకారంలోకి వెళ్లిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునరుజ్జీవం పోసేందుకు అంటూ తెలుగుదేశం జనసేన పార్టీల నేతలు సంయుక్తంగా నినదించారు. తెదేపా జనసేన పార్టీల నియోజకవర్గం ఆత్మీయ సమావేశం పట్టణంలోని పోతురాజు గండి వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఈదర హరిబాబు ఇరుపార్టీల నేతలు హాజరయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జనసేనాని పవన్ కళ్యాణ్ సారాధ్యంలో రూపొందించిన 11 అంశాల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈనెల 20 నుంచి ఉమ్మడిగా ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించారు. టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని వైసీపీ అవినీతిని, ప్రజలకు చేసిన మోసాలను ఎండగడదామని తీర్మానించారు. నియోజకవర్గంలోని పలు సమస్యలతో పాటు ప్రస్తుత సాగునీటి సమస్య వైసిపి చేస్తున్న అక్రమాలను, రాష్ట్రానికి జరుగుతున్న నష్టాన్ని పలు అంశాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని మీరు పార్టీల ముఖ్య నేతల ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడిగా ముందుకు వెళ్తేనే ప్రజలకు మరింత మేలు చేసే ఫలితం వస్తుందని అభిప్రాయపడ్డారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలనీ ఇరు పార్టీల నేతలు అన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనపై రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న అసహనాన్ని గుర్తిస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ముందుకు వెళ్లాలని నిర్ణయిం చుకున్నారు. ప్రజల కష్టనష్టాల్లో తోడుగా నిలిచి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. రెండు పార్టీల మధ్య సున్నితమైన అంశాల్లో వివాదాల సృష్టించడానికి వైసిపి సిద్ధంగా ఉందని సోషల్ మీడియాను వాడుకొని అపోహలు రేపేలా వైసిపి చూస్తోందని సమావేశంలో కొందరు ప్రస్తావించారు. సోషల్ మీడియాలో వచ్చే వివాదా స్పతానికి సరిపడా పూర్తిస్థాయి విచారణ తర్వాత పార్టీల అధినాయకత్వం సూచనల మేరకు మాత్రమే స్పందించాలని ఈ సందర్భంగా నేతలు తీర్మానించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను సమావేశంలో చర్చించారు. వీటన్నింటితో పాటు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు విషయాన్ని నేతలు ఖండించారు. వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబు పై అక్రమ కేసుల బనాయింపు జరిగిందన్నారు. రెండు పార్టీల నాయకులు ఒకరికొకరు సమన్వయం చేసుకొని కార్యకర్తలను సమన్వయ పరిచి ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై బలంగా పోరాడాలని అక్రమ కేసులు బనాయిస్తే ఉమ్మడిగా ఉద్యమించాలని నిర్ణయించారు. ఓటర్ల జాబితాలో చాలా అవకతవకలు జరిగాయని, వచ్చే ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేని వైసిపి ఎలాగైనా నెగ్గాలన్న దుర్బుద్ధితో అనేక కుతంత్రాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇరు పార్టీల నేతల ఓటర్ల జాబితా పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల ఇరు పార్టీల నేతలు, ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.

# సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యం



కందుకూరు, మేజర్‌న్యూస్: మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం మండలంలోని కొండి కందుకూరు గ్రామంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య, కందుకూరు మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు గంగవరపు వెంకటరావు, కందుకూరు మండల జెఏసి కో-ఆర్డినేటర్ చీమల వెంకట రాజాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కొండికందుకూరు గ్రామ సచివాలయం పరిధిలో సీఎం జగనన్న ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంత లబ్ది పొందింది వారికి తెలియజేసేలా సంక్షేమ పథకం బోర్డును ఆవిష్కరించారు. సీఎం జగనన్న నవరత్నాలలో భాగంగా ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ 8,78,76,761 రూపాయలు పరోక్ష ప్రయోజనాల బదిలీ ద్వారా1,76,91,911 రూపాయలు లబ్ది పొందారని, మొత్తంగా 10,55,68,672 రూపాయలను లబ్ది చేకూర్చే విధంగా ప్రభుత్వం పాలన సాగిందన్నారు.ఈ కార్యక్రమంలో కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, జి.మేకపాడు సర్పంచ్ గూడపాటి బ్రహ్మయ్య, పార్టీ నాయకులు తొట్టెంపూడి శ్రీనివాసరావు, ఇంటూరి మాధవరావు, గోసల వెంకారెడ్డి, అప్పనబోయిన బ్రహ్మయ్య, గుమ్మా శ్రీను, ముప్పాళ్ళ శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, వై.మాల్యాద్రి, బొడపాటి వెంకటేశ్వర్లు, బక్కమంతుల కోటేశ్వరరావు, రాచగర్ల నాగేశ్వరరావు, బొడపాటి మాలకొండయ్య, బక్కమంతుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరణం జోలికి వస్తే సహించేది లేదు



చీరాల, మేజర్ న్యూస్: నిష్పక్షంగా నియోజకవర్గ అభివృద్ధికి తన వంతూ పూర్తి కృషి చేస్తున్న శాసన సభ్యుడు కరణం బలరాం మరియు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్‌భాబుల జోలికి ఎవరైనా వస్తే సహించేదిలేదని మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు మండి పడ్డారు. స్థానిక ఆర్ అండ్‌బి అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జంజనం శ్రీనివాసరావు కరణం పట్ల తప్పుగా మాట్లాడిన వారికి బహిరంగ ఛాలెంజ్‌ను విసిరారు. ఈ సందర్భంగా జంజనం మాట్లాడుతూ 45 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న కరణం బలరాంకు మరకలు అంటే విధంగా మాట్లాడినా వారు బేషరుతుగా వాటిని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయనే అభియోగాలు చేస్తున్నారని, ఎక్కడ అవినీతి జరిగిందే రుజువు చేయాలని నిజాయితీగా ఛాలెంజ్ చేస్తున్నానని అన్నారు. ప్రజల మన్ననలను పొందుతూ పాలన చేస్తున్న కరణం బలరాం పట్ల, కరణం వెంకటేష్‌బాబులపట్ల దుష్ప్రచారాలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి ఎక్కడ జరిగిందో నిరూపించాలని, లేని పక్షంలో ప్రజలు మిమ్మల్ని తరిమే రోజు మరో ఐదు నెలల్లో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బొనిగల జైసన్‌బాబు, కోంద్రు బాబ్జి, గుంటూరు మాధవరావు, బొడ్డు సుబ్బారావు, కందేటి రమణ, పులి వెంకటేశ్వర్లు, కావూరి రమణారెడ్డి, బత్తుల అనిల్, మల్లెల లలిత రాజశేఖర్, మామిడాల రాములు, కోడూరి ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ధరల స్థిరీకరణ సమావేశంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు వ్యవసాయ మార్కెట్ ఆవ రణంలో గురు వారం సాయంత్రం జరిగిన ధరల స్థిరీకరణ సమీక్ష సమా వేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల ఇబ్బందులు, ఏఎంసి ద్వారా కల్పిస్తున్న సదుపాయలపై చర్చించారు. రైతులకు మద్దతు ధర అందించేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి అధికారులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ జట్టుకు టిఆర్‌ఆర్ విద్యార్థినిలు ఎంపిక



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు అశ్వని మానస లు ఉమ్మడి ప్రకా శం జిల్లా వ్యాండ్‌బాల్ జూనియర్ బాలికల టీమ్‌కు ఎంపిక అయినారు. వీరు రాష్ట్ర స్థాయి లో ఏలూరులో 19,20 తేదీ లలో జరుగు క్రీడలలో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ సంధర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్, ఐక్యూఏసి ఆర్డినేటర్ పి. రాజగోపాల్ మరియు కళాశాల పిడి కె.ఆర్. కరుణ కుమార్ విద్యార్థినులను అభినందించారు.

## కోవూరు గ్రామంలో పారిశుద్ధ్యపనులు



కందుకూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కోవూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వీధి దీపాలు మరమ్మత్తులకు గురైనట్లు గుర్తించి, వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగిందన్నారు. గ్రామస్తులు, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'వై ఎపి నీడ్స్ జగన్'లో వైస్ చైర్మన్ రామకృష్ణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గురువారం నాడు గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని బందెలదోడ్డి వార్డు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్డి రామకృష్ణ హాజరై సచివాలయం ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ది గణనాంకాల ప్రదర్శనబోర్డ్ ఆవిష్కరణ గావించి తదుపరి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తూ ప్రగతి ఫలాలను అందరికి అందించేందుకు సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక అద్భుతమైన సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి ప్రజలకు చేరువ చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా తపన తాపత్రయ పడుతున్న ఏకైక నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జెసియస్ బాధ్యులు కాశిరెడ్డి, గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్లు, కాత దీపికా, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య, వార్డు కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, జెసి ఏస్ కన్వీనర్, సచివాలయం కన్వీనర్స్, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.



## పెదారిటక్లలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

కొనకనమిట్ల ,మేజర్‌న్యూస్ : మండలంలోని పెదారికట్ల సచివాలయంలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ప్రజలకు సంక్షేమ పథకాల లబ్ది వివరించటం, మరో సారి జగనే ఎందుకు కావాలో తెలియ చేయటం కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలని నాయకులు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి మోరబోయిన మురళి, జడ్‌పిటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ ఎంపిపి ఉడుముల రామనారాయణరెడ్డి, మండల కన్వీనర్ మోర శంకరరెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, సచివాలయం కన్వీనర్ నాగిరెడ్డి, ఎం.రాంబాబు, ఓబులరెడ్డి, కొండారెడ్డి, బాలచంద్రుడు, గృహ సారధులు, కార్యకర్తలు, లబ్దిదారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ ను తొలగించాలి

- పొగ, దుర్వాసనతో ఉండలేకపోతున్నాం
- ఇంటింటి ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావుతో స్థానికుల ఆవేదన





కందుకూరు, మేజర్‌న్యూస్: డంపింగ్ యార్డ్ వల్ల వచ్చే పొగ, దుర్వాసనతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని కందుకూరు పట్టణం 12వ వార్డుకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆనందపురం రోడ్డు, ఎర్రగుంటపాలెం ప్రాంతాల్లో గురువారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను ఆయనతో చెప్పుకున్నారు. తమ ఇళ్ల పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని, తీవ్రమైన దుర్వాసన, పొగ వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డును ఇక్కడ నుంచి వేరే చోటుకు తరలిస్తామంటూ అధికారులు ఏళ్ల తరబడి చెబుతున్నారే కానీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. అలాగే ఎర్రగుంటపాలెంలో అనేక చోట్ల విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయలేదని స్థానికులు చెప్పారు. ఇంకా పింఛన్లు సరిగా అందడం లేదని, చికిత్స ఆసుపత్రులకు వెళితే ఆరోగ్యశ్రీ పనిచేయదని చెబుతున్నారని, ఇంకా అనేక సమస్యలను నాగేశ్వరరావు గారి దృష్టికి తెచ్చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయడం లేదని, ప్రజల బాధలు వైసిపి నేతలకు పట్టవని విమర్శించారు. స్థానికుల సమస్యలన్నీ ఓపిగ్గా వింటూ, రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు. కందుకూరులో తన గెలుపుకు సహకరించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. అంతకుముందు స్థానిక రామాలయంలో ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో లోని అంశాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఏ కుటుంబానికి ఎంత మొత్తం లబ్ధి చేకూరుతుందో వివరిస్తూ షూరిటీ బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులు



అద్దంకి, మేజర్ న్యూస్: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అద్దంకి శాఖ గ్రంథాలయం వద్ద జరుగుతున్న కార్యక్రమాలలో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళు లర్పించారు. ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించి నటువంటి డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ పాతూరు నాగ భూషణం అయ్యంకి వెంకట రమణయ్య గాడి చర్ల హరి సర్వోత్తమరావు మొదలైన వారి యొక్క సేవలను స్మరించుకుంటూ వారి చిత్రపటాలకు నివాళు లర్పించారు. గ్రంథాలయ ఉద్యమంలో వారు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వమోహన్, ఉపాధ్యాయులు కాంతారావు, రాజు, శ్రీను, మంద జోసెఫ్, ప్రభాకర్, సత్యనారాయణ, విద్యార్థులు హాజరయ్యారు.

## గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు



కారంచేడు, మేజర్‌న్యూస్: విద్యార్థులు పూర్తి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుకోవాలంటే గ్రంథాలయాలు ఎంతో దోహాపడతాయని విశ్రాంత అధ్యాపకుడు బుచ్చయ్య సూచిం చారు. గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా గురువారం స్థానిక గ్రంథాలయం లో ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన బుచ్చయ్య మాట్లాడుతూ కనీసం రోజుకు ఒక్కసారి అయిన గ్రంథాలయానికి వచ్చి ఒక్క గంట సమయం కేటాయించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పొందాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఎం నాగయ్య, ఎంపీయూపీ స్కూల్ హెచ్ఎం జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు ఉషారాణి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగం సురేష్‌చే రెస్టారెంట్ ప్రారంభం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల పార్లమెంట్ సభ్యుడు నందిగం సురేష్ మరియు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి చేతుల మీదుగా రెస్టారెంట్ ప్రారంభోత్సవాన్ని నిర్వాహకులు నిర్వహించారు. స్థానిక బైపాస్ రోడ్డు సమీపంలో వాడరేవు రోడ్డులో హాయ్ టి ఆర్ రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన నందిగం సురేష్ మరియు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృత పాణిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నందిగం సురేష్, డాక్టర్ వరికూటి అమృతపాణిలు మాట్లాడుతూ రుచికరమైన ఆహార పధార్థాలను అంబాటులో ఉండే ధరలలోఅందజేసి, ప్రజల మన్ననలతో వ్యాపారాభివృద్ధిని చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టి శివశంకర్‌రెడ్డి, ఉల్లిపాయల సుబ్బారావు, వాసిమల్ల వాసు, మరకా రమేష్ తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రెస్టారెంట్ నిర్వాహకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీవెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

### శ్రావణి దంపతుల ప్రత్యేక పూజలు

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలిలోని శ్రావణి ఎస్టేట్‌లో శ్రీపద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉభయదాతలు దేవస్థానం గౌరవాధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు, విజయగౌరి



దంపతులు ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక హోమ పూజలు, పూజలు నిర్వహించారు. ముందుగా ఉభయదాతలను మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకవెళ్ళారు. ప్రజలందరూ సుఖ,సంతోషాలతో, ఆయువు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వ ర్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసినట్లు శ్రావణి వెంకటేశ్వర్లు చెప్పారు. కార్యక్రమంలో యక్కలి శేషగిరిరావు, గునుపూడి భాస్కర్, వరికుంట్ల అనిల్, శనగపల్లి నాగేశ్వరరావు, భాస్కర్, సామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, కలువా సత్యనారాయణ, వెలిశెట్టి నారాయణ, రోళ్ళ శ్రీను, నాగేశ్వరరావు, ఒగ్గు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.



## బుక్ ఆథర్స్‌గా ప్రకాశం ఫ్యాకల్టీ



కందుకూరు, మేజర్‌న్యూస్: 2023 వ సంవత్సరం బాచ్ విద్యార్థులకు ఫస్టయర్ లో నూతనంగా ప్రవేశపెట్టిన ఒక సబ్జెక్టు బుక్ ను రచయి తలుగా తమ అధ్యాపకులు భాగస్వాములై ప్రకాశం ఫ్యాకల్టీ సమర్థతకు తార్కా ణంగా నిలిచారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్-మెకానికల్ విభాగాల బేసిక్స్ తో కూడిన బుక్ ను రాయడంలో సివిల్-మెకానికల్ హెచ్‌ఓడిలు డాక్టర్ ఆర్.వి.ఎస్ శర్మ, డాక్టర్ జి.వి.పున్నారావులు పాలుపంచుకున్నట్లు ఆయన వెల్లడిం చారు. సివిల్, మెకానికల్ బ్రాంచిలతో పాటు కంప్యూటర్స్, ఎలక్ట్రానిక్స్ ఎలక్ట్రికల్ తదితర అన్ని బ్రాంచిలకు ఫస్ట్ ఇయర్ లో ఈ సబ్జెక్టు బేసిక్స్ తో కూడి ఉంటుందని ఆథర్స్ వివరించారు. జెఎన్‌టియు రూపొందించిన సిలబస్ తో బేసిక్ సివిల్- మెకానికల్ ఇంజనీరింగ్ బుక్ లో ఆయా అంశాలను పరిపూర్ణంగా వివరించామని వారు పేర్కొన్నారు. ఫ్లిప్ కార్ట్ పబ్లికేషన్ లో కూడా ఈ బుక్ అందుబాటులో ఉంటుందని ఆథర్స్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని కాలేజీలకు ఈ బుక్ ను రెఫర్ చేయాలని యూనివర్సిటీ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టరుకు విజ్ఞప్తి చేశామన్నారు. పిహెచ్ సైంటిఫిక్ ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ తొలుత మోడల్ కాపీలను ముద్రించారని రామయ్య వెల్లడించారు.

## పని చెయ్యని ఈవీఎంలు బెంగుళూరుకు తరలింపు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని భాగ్యనగర్ నందు ఈవీఎం గోడౌన్‌లో డిఆర్వో రామిశెట్టి శ్రీలత ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో నెల రోజులపాటు, జిల్లా అధికారులు, బెల్ కంపెని ఇంజనీర్లు, పొలిటికల్ పార్టీల సమక్షంలో మొత్తం 19375, ఈవీఎంలను ఫస్ట్ లెవల్ చెకింగ్ చెయ్యటం జరిగింది. అందులో 131 ఈవీఎంలు పనిచెయ్యనిగా తేలింది, అందులో బ్యాలెట్ యూనిట్లు 32, కంట్రోల్ యూనిట్లు 56, వివిప్యాడ్స్ 43,ఉన్నాయి. వీటిని గురువారం తిరిగి బెంగుళూరులో గల బెల్ కంపెనికి డిఆర్వో రామిశెట్టి శ్రీలత, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ శ్రీనివాసరావు గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి ప్రత్యేక వాహనం ద్వారా బెంగుళూరు పంపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, వైసీపీ రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి, టీడీపీ స్వరూప్, గుర్రం సత్యం, కాంగ్రెస్ ఎస్‌కె రసూల్, జిల్లా ఎలక్షన్ అధికారులు రాజశేఖర్ రెడ్డి, ఉపేంద్ర రంగారావు, నవీన్ పాల్గొన్నారు.

# టిడిపితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం:వేగేశన నరేంద్రవర్మ





బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీమాటే - నా బాట, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నేడు బాపట్ల పట్టణంలోని 4వ వార్డ్ రైలుపేట పొట్టి శ్రీరాములు పార్క్ వద్ద నుండి నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు ఇస్తు వారికి చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్‌కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ వివరించారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశా రమేష్ గౌడ్, ఫరీద్‌మస్తాన్, తాతా చినబాబు, రాహుల్, సోమశేఖర్, బాల శంకర్,మానం శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, శివ న్నారాయణ, శ్రీకాంత్, మారుతి ప్రసాద్, మోహనరావు, మెట్ల శ్రీనివాసరావు, ఉప్పాల కృష్ణ గౌడ్, షేక్ షాకా, గొర్ల గోపి, భావన్నారాయణ, హనుమాన్, మురళి, జీవన్,సరోజిని, హైమావతి, రాణీ,మహా లక్ష్మి, నజ్మ, నవనీతం శ్రీవల్లి, రమాదేవి, మహాలక్ష్మి, నాగూర్‌బీ, సాయి లక్ష్మి, బిందు, మస్తాన్ బీ, మరియమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పని చేస్తాం....

**బాలినేని అవినీతిని బయట పెడతాం**
**17 నుండి ప్రజా క్షేత్రంలోకి టిడిపి, జనసేన**
**త్వరలో తండ్రి, కొడుకుల అవినీతి లెక్కలు తేలుస్తాం**
**ఒంగోలును భ్రష్టుపట్టించిన వైసీపి నేతలు**
**భూ కబ్జాల్లో ప్రధాన నిందితులకు బాలినేని అండదండలు**
**టిడిపి, జనసేన ఒంగోలు ఆత్మీయ సమావేశంలో భవిష్యత్తు ఉమ్మడి కార్యచరణపై సుదీర్ఘ చర్చ**
**బాలినేని ఓటమే లక్ష్యంగా పని చేయాలి:దామచర్ల**
**ఉమ్మడి కార్యచరణతో వైసిపి సర్కార్‌పై పోరాటం : షేక్ రియాజ్**





ఒంగోలు, మేజర్‌న్యూస్:తెలుగు దేశంపార్టీ, జనసేన పార్టీలు ఉమ్మడిగా ప్రజా క్షేత్రంలోకి వెళ్లేందుకు సన్నద్ధం అయ్యారు. భవిష్యత్తు కార్యచరణపై గురువారం ఇరు పార్టీలు సుదీర్ఘంగా చర్చించాయి. ఈనెల 17వ తేదీ నుండి ప్రజా క్షేత్రంలోకి వెళ్లనున్నట్లు ఇరు పార్టీ నేతలు ఉమ్మడిగా ప్రకటించారు. నగరంలోని అష్టానా ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల ఒంగోలు నియోజకవర్గ ఆత్మీయ సమావేశం జరిగింది. మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ అధ్యక్షత వహించారు. ఇరు పార్టీల ముఖ్య నేతలు పాల్గొన్నారు. అనంతరం భవిష్యత్తు కార్యచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వైవీ సుబ్బారావు, టీవీ శ్రీరాం మూర్తి, కొఠారి నాగేశ్వరావు, జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ రమేష్, ఇరు పార్టీల డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**బాలినేని ఓటమే లక్ష్యంగా పని చేయాలి: దామచర్ల**

సమావేశం అనంతరం మీడియాతో దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ టీడీపీ జనసేన పార్టీల కలయికను ప్రజలే కోరుకుంటున్నారని, కలిసి పనిచేస్తే విజయం తథ్యమని ప్రజలే చెప్తున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ నిబద్ధత, చంద్రబాబు అనుభవం రెండు ప్రజలకు అవసరమని, ఆలోచనల్లో బేధాలు ఉన్నా ఇద్దరం కలిసి ఒకే కుటుంబంలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఓటరు జాబితాను రెండు సార్లు పరిశీలించామని, టీడీపీకి బూత్ స్థాయిలో పటిష్టమైన గృహ సారథుల టీమ్ ఉందని తెలిపారు. ఇరు పార్టీ నేతలు సమన్వయంతో అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ఉమ్మడి కార్యచరణతో వైసిపి సర్కార్‌పై పోరాటం: షేక్ రియాజ్**

ఈనెల 17వ తేదీ నుండి టిడిపి, జనసేన ఉమ్మడిగా ప్రజా క్షేత్రంలోకి వెళ్లనున్నట్లు ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ వెల్లడించారు. ఆత్మీయ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇంటింటికి బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రజలకు ఏమి చేశారో చెప్పని స్థితిలో ఉన్నారన్నారు. బాలినేని ఆయన కుమారుడు ఒంగోలును దోచేస్తున్నారన్నారు. ఎన్నడూలేని విధంగా ఒంగోలులో భూ కబ్జాలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల కుంభకోణం జరిగాయన్నారు. సిట్ నేనే వేయించానని చెబుతున్న బాలినేని అసలు దోషులు ఎవ్వరో ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. కుంభకోణంలో ఉన్న మీ అనుచరులను కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి వద్ద మంతనాలు చేసి వచ్చారన్న సంగతి ప్రజలందరికి తెలుసన్నారు. మీ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇక మీ ఆటలు సాగవని హెచ్చరించారు. టిడిపి, జనసేన చేపడుతున్న 'జనం కోసం జనార్ధన్', జనచైతన్యయాత్రల్లో ప్రజలుసమస్యలు కోకొల్లలన్నారు.

**అజెండా అంశాలు....**

1.ఈనెల 17వ తేదీ నుండి భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టీ - జనసేన పార్టీల నాయకులు సమన్వయంతో నిర్వహించడం.
2.బూత్‌ల వారీగా ఓటర్ల జాబితా వెరిఫికేషన్
3.ప్రతీ నియోజకవర్గంలో స్థానిక వైసీపి ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ ఛార్జ్ షీట్ తయారు చేయడం
4.ఒంగోలులో ప్రభుత్వ వైఫల్యాలపై చర్చ
5.రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం, కరువు పరిస్థితులపై చర్చ
6.ఇరుపార్టీల సామాజిక వర్గాలు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ) ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహించడం.
7.ప్రతీ 15 రోజులకు ఇరు పార్టీల నాయకులు ఉమ్మడి మీడియా సమావేశంలో నిర్వహించడం.
8. ప్రతీ 15 రోజులకు ప్రజా సమస్యలపై ఇరు పార్టీల నాయకులు ఉమ్మడి పోరాటం. దీనికి నాందిగా ఈనెల 18,19 తేదీల్లో రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై నిరసనలు.

# ఓటర్ల జాబితా సవరణలో పెండింగ్ క్లెయిమ్‌లను పూర్తి చేయాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పెండింగ్ క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో ఈ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యంగా 30 రోజులు దాటిన క్లైయిమ్స్ అన్నింటినీ ఈ నెల 23 కల్లా కచ్చితంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. జిల్లా నుంచి కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగ సూపరింటె ండెంట్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈ అధికారులతో కలెక్టర్ వీటిపై సమీక్షించారు. 30రోజులు దాటిన క్లైయిమ్స్ సుమారు 18వేల వరకు ఉంటాయని ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ వివరించారు.ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుసరించి వీటిని 23వ తేదీ లోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి బాలినేని శంకుస్థాపన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం, సిబ్బంది ఉన్నారు.

**పేరారెడ్డి సంతాప సభలో...**

కొత్తపట్నం మండలం అల్లూరులోని ఇటీవల స్వర్గస్తులైన అల్లూరు గ్రామ వైఎస్ఆర్‌పి అధ్యక్షులు నాని రెడ్డి పేరారెడ్డి సంతాప సభలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పేరారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబానికి నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఒంగోలులో సైనిక్ స్కూలు, విశ్రాంత సైనికుల వైద్యశాల ఏర్పాటు చేయాలి

**- కేంద్ర రక్షణ శాఖ సెక్రటరీ గిరిధర్‌ను కోరిన మాగుంట -**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఢిల్లీలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కేంద్ర రక్షణ శాఖ సెక్రటరీ గిరిధర్ అరమనేని ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులో సైనిక స్కూలును, ఇ.సి.హెచ్.ఎస్. వైద్యశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ముఖ్యంగా పశ్చిమ ప్రాంతమైన గిద్దలూరు దాని పరిసర ప్రాంతాలవారు రక్షణ శాఖలో షుమారు 20,000మంది ఉద్యోగులు పనిచేయుచున్నారని, రిటైర్ అయిన సైనికులు 13,000మంది, వారి కుటుంబ సభ్యులు పెక్కు మంది జిల్లాలో నివసించుచున్నారని, కాని ప్రస్తుతం గిద్దలూరులో వున్న చిన్న వైద్యశాల వారి వైద్య సదుపాయాలను తీర్చలేకపోవుతున్నారు. ఇతర జిల్లాలలో ఏర్పాటు చేసిన విధంగా ప్రభుత్వ జాబితాలో చేర్చబడిన అన్ని సదుపాయాలూ గల వైద్యశాలలు గల ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో కూడా వారి ప్రయోజనార్థం ఒక ఇ.సి.హెచ్.ఎస్. వైద్యశాలను, ఒక సైనిక స్కూలును కూడా ఏర్పాటు చేయవల్సిందిగా మాగుంట కోరినట్లుగా ఒంగోలు మాగుంట కార్యాలయం ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి ఇ.సి.హెచ్.ఎస్. వైద్యశాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని - దానితోపాటు సైనిక స్కూలు ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని మాగుంట శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు.

# రైతు భరోసా కేంద్రంలో రైతులకు పంటల సాగుపై శిక్షణ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని రైతు భరోసా కేంద్రం నందు ప్రత్యామ్నాయ పంటల గురించి జిల్లా వనరుల కేంద్రం నుండి జిల్లా శిక్షణా సమన్వయ కర్త ఎం.విజయ నిర్మల గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం సాగు నీరు సమృద్ధిగా లేనందున ఆరుతడి పంటలైన మినుము, జొన్న పంటలపై ఆసక్తి కనబరచాలని సూచించారు. ఈ పంటలు సాగు చేయుట కొరకు కావలసిన సమాచారాన్ని రైతులకు తెలియజేశారు. తదుపరి బాపట్ల జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ ఎం.సి.ఓబయ్య మాట్లాడుతూ రైతులు సాగు చేయు వరిలో చీడ పీడల నిర్మూలన చేసుకోవడంపై అవగాహన కల్పించారు. వరి పరిశోదనా కేంద్రం బాపట్ల సీనియర్ శాస్త్ర వేత్త డా.ఎన్.సాంబశివరావు మాట్లాడుతూ వరిలోఎక్కువగా ఉల్లికోడు తెగులు కనబడుతుందని, దాని నివారణకు రాజేండ్ గుళికలు ఎకరాకు 10 కిలోల చొప్పున పిచికారీ చేసి నివారించుకోవా లని తెలిపారు. అలాగే వరిలో వచ్చే అగ్గి తెగులు, పాముపోడ తెగులు గురించిన విషయాలపై తగు నివారణ చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో చీరాల సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఇంద్రాణి, మండల వ్యవసాయాధి కారులు ఐ.కాశీ విశ్వనాధ్,సుమతి, వ్యవసాయశాఖ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో పాటల పోటీలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మాటూరు రామారావు శాఖా గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం గ్రంథాలయ ఉద్యమమునకు పాటలు పాడిన ప్రముఖుల స్మరించుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా అద్దేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే హవీలా ప్రశాంత్ ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాల టీచర్ ఎండి ఆరిఫ్లా పాల్గొన్నారు. వీరు గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులైన ఎస్ ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రామయ్య, పాతూరి నాగభూషణం గురించి ప్రసంగించారు. గ్రంథాలయాల ఏర్పాటు వాటి అభివృద్ధి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమంపై పాటల పోటీ నిర్వహించినారు. ఈ పాటల పోటీలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పుగుండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలపతిరావు అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం ఉప్పుగుండూరు శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం చలపతిరావు మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. తద్వారా విజ్ఞానవంతులుగా ఎదుగుతారన్నారు. గ్రంథాలయాల్లో వారోత్సవాల సందర్భంగా నిర్వహించే ప్రతిభ పోటీలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులు పుస్తక పఠనంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. గ్రంథాల ఏర్పాటుకు పాటుపడిన మహనీయుల గురించి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. సచివాలయ వెల్ఫేర్అసిస్టెంట్లు బాలు, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొబైల్ ఫోన్‌లలో దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి



వేటపాలెం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మీద గురువారం వేటపాలెం ఎస్ఐ జీ.సురేష్ తన సిబ్బందితో మండలంలో 'దిశా యాప్' స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అమానుష చర్యలు నివారించడం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ యాప్ ప్రతి ఒక్కరు తమ మొబైల్ నందు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 3,84,400 మొబైల్ ఫోన్లలో దిశా యాప్ డౌన్ లోడ్ చేసినట్లు గురువారం 16000 మొబైల్ ఫోన్‌లలో రిజిస్టర్ చేయడం కోసం మా వంతు భాధ్యత నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు దిశా యాప్ రిజిస్టర్ చేసుకోవడం వలన అత్యవసర సమయంలో మీతోడుగా పోలీస్ ఉన్నట్లే అని ఈ సందర్భంగా యువతకు సూచించారు.

# అధిక మోతాదులో రసాయనిక మందులు వాడొద్దు



దర్శి, మేజర్‌న్యూస్: మిరప సాగు చేసిన రైతులు అధిక మోతాదులో రసాయనిక మందులు వాడొద్దని, మందులు ఎప్పుడు వాడాలి, ఎంత మోతాదులో వాడాలి అనే విషయాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకొని వాడటం మంచిదని దర్శి వ్యవసాయం పరిశోధన స్థానం శాస్త్ర వేత్త రాజేష్ చౌదరి కోరారు. మండలంలోని దేవవరం రైతు భరోసా కేంద్రంలో మిరప సమగ్ర సస్యరక్షణ గురుంచి దర్శి హార్టికల్చర్ ఆఫీసర్ రవి బాబు, దర్శి వ్యవసాయ పరిశోధనా స్థానం సైంటిస్ట్ రాజేష్ చౌదరి రైతులకు వివరించారు. రైతులకు మిరపలో చేపట్టవలసిన సమగ్ర సస్యరక్షణ గురించి ముఖ్యంగా బొబ్బర తెగులు గురించి వివరించారు. బొబ్బర తెగులు నివారణకు ఎకరాకు 20 జిగురట్టలు పెట్టుకోమని రాజేష్ చౌదరి సూచించారు. ముఖ్యంగా బొబ్బర తెగులు వ్యాపించే తెల్ల దోమను అరికట్టడానికి తగిన మందులు వాడాలని చెప్పారు. హార్టికల్చర్ ఆఫీసర్ రవి బాబు ఉద్యాన వన శాఖకు సంబంధించిన వివిధ రకాల పథకాలు, వాటి సబ్సిడీలు గురించి చెప్పారు. పండ్ల తోటల దగ్గర ప్యాక్ హౌస్ నిర్మించుకున్నందుకు గాను రెండు లక్షల సబ్సిడీ వస్తుందన్నారు. ఫామ్ పాండ్ నిర్మించుకుంటే 75000 సబ్సిడీ వస్తుందని చెప్పారు. మిరప రైతులు పొలంలోకి వెళ్లి మొక్కలు చూసి వాటికి వాడవలసిన మందులు గురించి వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# 'వై ఏపీ నీడ్స్ జగన్'లో ఎంపీపీ కడప లక్ష్మి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: 'మా నమ్మకం నువ్వే జగనన్న', 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని గిద్దలూరు శాసనసభ్యులు అన్న వెంకట రాంబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మి గురువారం ప్రారంభించారు. మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రజా సంక్షేమతో అభివృద్ధివైపు అడవులు వేస్తున్న జగన్ పాలన నచ్చిమెచ్చిన ప్రజలను "ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి" (వై ఏపీ నీడ్స్ జగన్) అని నినాదంతో తిమ్మాపురంలో అభివృద్ధి పనులు సంబంధించిన సంక్షేమానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పార్టీ జెండాను గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు కోట నరసింహులు, గిద్దలూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పులి రామకృష్ణారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బి.ఓబుల్ రావు, సర్పంచ్, ఎంపీటీసీ దాసరి వెంకటసుబ్బయ్య, సచివాలయ కన్వీనర్ కోటా రమేష్ కుమార్, ఎంపీడీవో హేమలత, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఒంటరి వృద్ధ మహిళకు నిత్యవసర సరుకులు అందచేత



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నియోజకవర్గంలో జరుగుతున్న జనచైతన్య యాత్రలో వచ్చిన వినతి మేరకు గురువారం 9వ డివిజన్‌లోని ఇందిరా కాలనీలోని ఒంటరి వృద్ధ మహిళకు నిత్యావసర సరుకులు, మందుల కొరకు రెండు వేల ఆర్థిక సాయం గణిపిశెట్టి కృష్ణ(చెర్రీ కృష్ణ) సహకారంతో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు చెన్ను నరేష్, నరసింహారావు, జనసేవ శ్రీనివాస్, పి.రాజేంద్ర, ఉంగరాల వాసు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం




తాళ్లూరు, మేజర్‌న్యూస్: క్రీడల వలన విద్యార్థులకు మానసిక విల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలిగి ఉంటారని శ్రీసరస్వతి విద్యాసంస్థల చైర్మన్ ఏ.వి.రమణారెడ్డి తెలిపారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని గురువారం విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండి గెలుపు ఓటమును ఒకే రకంగా స్వీకరించడం వలన మానసిక ఒత్తిడిని తట్టుకోవడంతోపాటు మానసిక స్థైర్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో రాణించడం వలన ఉన్నత శిఖరాలను పొందగలరని తెలిపారు. విద్యార్థి దశలో చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఏ.వి.రమణారెడ్డి, డైరెక్టర్ గణేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీరామమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భద్రాచలం వెళ్లిన భక్తులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమామహే శ్వర పురం గ్రామస్థులు భద్రాచలం బయలు దేరి వెళ్లారు. ఆ గ్రామంలో గతంలో పురాతన రామాలయం ఉంది. ఇటీవల కొత్తగా రామాలయం నిర్మించి ఐదు నెలలు క్రితం విగ్రహ ప్రతిష్ట చేశారు. అర్చకులు సూచనలు మేరకు గురువారం స్వామి వారి దర్శనం కోసం భద్రాచలం బయలు దేరి వెళ్లారు. సుమారు 400మంది కోదండ రాముని దర్శనం కోసం భద్రాచలం వెళ్లారు.

# జై భీమ్ పార్టీ ఆధ్వర్యంలో మేధో మదన సదస్సు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అణగద్రొక్కిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఇప్పుడు చేస్తున్నది సామాజిక సాధికార యాత్ర కాదని సామాజిక సాధికార దగాయాత్ర అని ప్రముఖ న్యాయవాది జై భీమ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు దోవ రమేష్ రాంజీ అభిప్రాయపడ్డారు. పేద ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 27 రకాల సంక్షేమ పథకాలను రద్దుచేయడమే కాకుండా భౌతిక దాడులు హత్యాకాండలకు పాల్పడుతూ నేడు సామాజిక సాధికారత యాత్రను చేపట్టడాన్ని జై భీమ్ భారత పార్టీ ఖండిస్తుందన్నారు. గురువారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాంజీ మాట్లాడుతూ వైసీపి చేపడుతున్న సామాజిక సాధికార నయవంచన యాత్రపై అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, కార్మిక ఉద్యమ సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో నిజాలు – నిర్ణయాలు చర్చా కార్యక్రమం పేరిట మేదో మదన సదస్సును మాజీ న్యాయమూర్తి హైకోర్టు న్యాయవాది జై భీమ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడా శ్రావణ్ కుమార్ అధ్యక్షతన విజయవాడ ఐలాపురం హోటల్ శ్రీరామ ఫంక్షన్ హాల్ నందు ఈనెల 18న శనివారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులో విద్యావం తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.